# <u>సాధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు</u>

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను **ది.30-06-2016 గురువారం ఉదయం గం.10.30 ని.లకు** విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, విజయవాడ, తేది: 22-06-2016.

సెక్రటరీ i/c.,
విజయవాడ నగరపాలక సంస్థ.

## <u>ఎ జెం డా</u>

1/114- ది.04-04-2016న శుక్రవారం జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములను ధృవపర్చుట గురించి.

2/115- విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని 122వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లు మరియు కో-ఆప్షన్ మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు.

3/116- రాష్ట్ర ప్రభుత్వం G.O.Rt.No.101, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్‌మెంటు (బడ్జెట్) డిపార్టుమెంటు, తేది: 9-3-2016 విజయవాడ నగరపాలక సంస్థ నందు అభివృద్ధి పనుల నిమిత్తం రూ.20.00 కోట్లు మంజూరు చేయుట జరిగినది. సదరు మంజూరు కాబడిన నిధుల నుండి విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు తేది: 1-4-2016 లేఖ నందు ఈ క్రింది తెలిపిన పనులు చేపట్టవలసినదిగా కోరియున్నారు.

| *Sl. No.* | *Div. No.* | *Name of the Work* | *Estimate Amount (Rs. in Lakhs)* |
|---|---|---|---|
| 1 | 40 | తారాపేట మసీదు ముస్లిమ్ బరియల్ గ్రౌండు అభివృద్ధి కొరకు | 92.32 |
| 2 | 40 | పించిపేట ఉర్దూ ఘర్-కం-షాదిఖాన షాపింగ్ కాంప్లెక్స్ అభివృద్ధి కొరకు | 422.55 |

సదరు పై పేర్కొన్న అంచనాలకు పరిపాలన మంజూరు కొరకు కౌన్సిల్ వారి అనుమతి కోరుతూ ముందుంచబడిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.
(Rc.E6-121720/16)

4/117- పట్టణ జనాభాకు మౌళిక సదుపాయముల కల్పన నిమిత్తము రాష్ట్ర ప్రభుత్వము వారు జి.ఓ. ఆర్.టి.నెం.101, ది.09-03-2016 ద్వారా మన విజయవాడ నగరపాలక సంస్థకు రూ.20.00 కోట్ల రూపాయలు కేటాయించడమైనది.

అందు నుండి విజయవాడ తూర్పు నియోజక వర్గ శాసన సభ్యులు శ్రీ గద్దె రామమోహన్ గారు ఈ క్రింది పనులను ప్రతిపాదించి ప్రభుత్వము నుండి పరిపాలన

ఆమోదము మంజూరు చేయించినారు.

| వ.నెం. | పని వివరము | అంచనా విలువ (రూ.లక్షలలో) |
|---|---|---|
| 1. | 17వ డివిజన్‌లోని పోలీస్ క్వార్టర్స్ ఆర్. అండ్ బి. క్వార్టర్స్ ప్రాంతంలో దెబ్బతిన్న రోడ్స్, డ్రైన్స్ రిపేర్లు చేయుటకు. (Rc.EE3-125720/2016) | 138.19 |
| 2. | మొఘల్రాజపురం కొండ ప్రాంతంలోని 200 Kl. G.L.S.R. యొక్క మిగిలిన పని పూర్తి చేయుట. (Rc.EE3-125719/2016) | 58.00 |
| 3. | 2వ డివిజన్‌లోని కరెన్సీ నగర్, బందర్ రోడ్డు నుండి కరెన్సీనగర్‌లను కలుపు రహదార్లు బి.టి. హాట్ మిక్స్ పద్ధతిలో నిర్మించుట. (Rc.EE3-125714/2016) | 184.35 |
| 4. | 2వ డివిజన్‌లోని భారతి నగర్ మెయిన్ రోడ్‌ను శ్రీనివాస నగర్ బ్యాంకు కాలనీ మెయిన్ రోడ్డును కలుపుతూ బి.టి. హాట్ మిక్స్ పద్ధతిన రోడ్డు నిర్మించుట. (Rc.EE3-125717/2016) | 60.58 |

కావున, పై పనులను ప్రభుత్వము వారిచే మంజూరు చేయబడిన రూ.20.00 కోట్ల నుండి చేపట్టుటకుగాను కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు వారి సూచన చదవడమైనది. (Rc.EE.-3-125719 / 2016)

5/118- 1) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ది.12-8-2016 నుండి 23-8-2016 వరకు కృష్ణా పుష్కరాలు-2016 వేడుకలు జరుపుటకు నిర్ణయించినారు. ఈ పుష్కరాల నిమిత్తం నగరపాలక సంస్థ పరిధిలో పనులు చేపట్టుటకు మొదటి విడతగా రూ.105.00 కోట్లకు ప్రతిపాదనలు చేసి ప్రభుత్వం వారికి సమర్పించుట జరిగినది.

2) అందుపై రాష్ట్ర ప్రభుత్వం G.O.Ms.No.77, MA & UD Dept., dt.29-3-2016 ద్వారా సదరు పనులు చేపట్టుటకు పరిపాలన ఆమోదము తెలుపుతూ ఉత్తర్వులు విడుదల చేసినారు. ఈ ప్రభుత్వ ఉత్తర్వులు రికార్డు నిమిత్తం కౌన్సిల్ వారి ముందుంచడమైనది. (Rc.CE-110542/2016)

6/119- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము తమ ప్రభుత్వ కార్యాలయములకు / ఇతరములకు ప్రైవేటు భవనములకు అద్దె నిర్ణయించు ఉత్తర్వులలో ప్రస్తుతము అమలులో ఉన్న G.O.Ms.No.63 Fin(EXPR-PW) Department, dt.18-04-2011 ద్వారా అద్దె నిర్ణయించుట సులభతరముగా లేదనియూ, అందువలన వృధా వ్యయము అవుతుందనియూ, 2011 నుండి ఈ ఐదు సంవత్సరముల కాలములో భూమి విలువ, భవన నిర్మాణ వ్యయములు పెరిగినవనియూ, అనేక ప్రభుత్వ డిపార్ట్‌మెంట్ల నుండి ఆఫీసు అద్దెలు పెంచవలసినదిగా ప్రతిపాదనలు వచ్చినట్లునూ, భవన యజమానులు తమ భవనములను వివిధ డిపార్ట్‌మెంట్లకు అద్దెకు యిచ్చుటకు సుముఖముగా ఉండుటలేదనియూ, భవన యజమానులు ప్రభుత్వ ఆఫీసులు ఖాళీ చేయించుచున్నారనియూ, ప్రభుత్వము వారు ఈ విషయములన్నియూ దృష్టిలో ఉంచుకొని, G.O.Rt. No.2120 Fin (EBS-XI) Department, dt.28-07-2015 ద్వారా కమిటీను ఏర్పాటుచేసి వారి సిఫారసులను కోరినారు. సదరు కమిటీ వారు ఈ క్రింద తెలియజేయబడిన పట్టికలో చూపబడిన ప్రకారము ప్రభుత్వ

కార్యాలయములకు నెలకు అద్దెలను సిఫారసు చేసినారు.

| S.No. | Classified Area | Recommended for fixation of rent per Sq. ft. in Rupees. |
|---|---|---|
| 1 | a) Corporation of Vijayawada and Guntur. | Rs.15 |
| | b) Corporation of Vijayawada and Guntur buildings having all facilities such as Power Backup, AC, WIFI Network facilities for the entire premises. | Rs.18 |
| 2 | Greater Vishakapatnam Municipal Corporation | Rs.12 |
| 3 | Corporation of Tirupathi and all Other Corporations. | Rs.10 |
| 4 | Special Grade and Selection Grade Municipalities and All Grade-I Municipalities. | Rs.8 |
| 5 | All other Municipalities & Mandal Head Quarters. | Rs.6 |
| 6 | All other Rural Areas. | Rs.5 |

కమీటి వారి సిఫారసులను ప్రభుత్వము పరిశీలించిన మీదట, ప్రభుత్వ ఆఫీసులకు, ప్రైవేటు భవనముల అద్దె నిర్ణయించు విషయములో పేర్కొనబడిన భవనముల అద్దెను పెంచి, వివిధ మార్గదర్శకాలను నిర్ణయించి G.O.Ms. No.37 Fin (FMU - TR & B) Department, dt.07-03-2016 ద్వారా ఉత్తర్వులను జారీచేసినారు.

సదరు ప్రభుత్వ ఉత్తర్వులలో ప్రభుత్వము వారు తీసుకొన్న భవనములకు అద్దె నిర్ణయించుటకు ఈ క్రింది మార్గదర్శకములను పరిగణనలోనికి తీసుకొనవలసినదిగా పేర్కొనటమైనది.

1. భవనములో నికర వాడకపు విస్తీర్ణమునకు మాత్రమే అద్దె చెల్లించవలసియున్నది.
2. R & B guidelines అనుసరించి, తమకు కావలసిన భవనములను స్థానిక వార్తా పత్రికలలో జిల్లా ఎడిషన్ నందు ప్రకటన యివ్వవలెను.
3. వార్తా పత్రిక నందు ప్రకటన ననుసరించి, భవనములో ఖాళీ స్థల విస్తీర్ణమునకు నెలకు అద్దె స్పష్టముగా తెలియజేయవలెను.
4. సదరు అద్దెకు తీసుకొన్న భవనము R & B Department నందు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్/ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ / అసిస్టెంట్ ఇంజనీర్ వారు తనిఖీచేసి, సదరు భవనము అద్దెకు తీసుకొనుటకు అనుకూలమైనదనియూ, తక్కువ ఆఫరును సిఫారుసు చేయుచూ అన్ని అంశములకు వివరణ యివ్వవలెను.

ప్రతి రెండు సంవత్సరములకు అద్దెను 5% పెంచవలెను. ది.01-03-2016 నుండి ప్రభుత్వము వారు అద్దెకు తీసుకొన్న భవనములకు మాత్రమే ఈ ప్రభుత్వ ఉత్తర్వులు వర్తించునని అందరు శాఖాధిపతులకు ఆదేశములు జారీ చేసియున్నారు.

G.O.Ms.No.37 Fin (FMU-TR & B) Department, dt.07-03-2016 ప్రకారము ప్రభుత్వ ఉత్తర్వులను రికార్డు నిమిత్తము కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.
(Rc.N3-117304/2016)

7/120 - 1) విజయవాడ నగరపాలక సంస్థలో సర్కిల్-3 ఏరియాలో 13వ శానిటరీ డివిజన్ నందు ప్యాకేజి-2 లో దినసరి వేతనంపై పని చేయుచున్న కార్మికుడు శ్రీ ఎమ్.రవీంద్రనాధ్ ఠాగూర్ ది.25-5-2016 బుధవారం ఉదయం 8-00 గంటలకు ప్రమాదానికి గురై సంఘటనా స్థలములోనే మరణించటం జరిగినది.

2) సదరు ప్రమాదంలో చనిపోయిన వర్కర్ కుటుంబ సభ్యులకు

i) రూ.10 లక్షలు నష్ట పరిహారముగా
ii) కుటుంబములో ఒకరికి అవుట్ సోర్సింగ్ వర్కరుగా విధులలోనికి చేరుటకు మరియు
iii) JnNURM పథకం క్రింద జక్కంపూడి కాలనీలో నిర్మించబడిన గృహ సముదాయములో ఒక ఇల్లు కేటాయించవలసినదిగా, వివిధ వర్కర్ల యూనియన్ నాయకులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు మరియు MRPS నాయకులు డిమాండు చేసినారు.

1) సదరు ప్రముఖులతో పలుమార్లు కమీషనరు గారు, ప్రధాన వైద్య శాఖాధికారి గారు చర్చలు జరిపి విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్సు నుండి ఒక లక్ష రూపాయలు, కుటుంబ సభ్యులలో ఒకరికి అవుట్ సోర్సింగ్ వర్కర్‌గా ఉద్యోగం కల్పించుటకు, జక్కంపూడి హౌసింగ్ కాలనీ నందు ఒక ఇల్లు మరియు డిస్ట్రిక్టు కలెక్టర్ గారితో సంప్రదించి గౌరవనీయులైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండు నుండి రావలసిన బెనిఫిట్స్ ఏమైనా ఉన్న యెడల ఏర్పాటు చేయుటకు సమ్మతించడమైనది.

2) సదరు చర్చలలో భాగంగా ఒక లక్ష రూపాయలు చనిపోయిన వర్కరు శ్రీ ఎమ్.రవీంధ్రనాధ్ ఠాగూర్ గారి భార్య శ్రీమతి ఎమ్.సురేఖ గారికి ఈ ఆఫీసు వారి చెక్కు నెం.655477, తేది: 25-5-2016 న చెల్లించటం జరిగినది. అదే విధముగా జిల్లా పరిపాలన అధికారి గారికి ది.25-5-2016 న ఒక లేఖను కూడా వ్రాయటం జరిగినది.

3) కావున దినసరి వేతనంపై పనిచేయుచూ ప్రమాదానికి గురై మరణించిన శ్రీ ఎమ్.రవీంధ్రనాధ్ ఠాగూర్ గారి భార్య శ్రీమతి ఎమ్.సురేఖ గారికి ఒక లక్ష రూపాయలు పరిహారముగా (ఎక్స్‌గ్రేషియా) చెల్లించిన ఆఫీసు వారి చర్యను క్రమబద్ధము (ర్యాటిఫై) చేయవలసినదిగాను, జక్కంపూడి హౌసింగ్ కాలనీ యందు ఒక ఇల్లు కేటాయించుటకు మరియు కుటుంబ సభ్యులలోని ఒకరికి అవుట్‌సోర్సింగ్ వర్కరుగా ఉద్యోగం కల్పించుటకు తగు నిర్ణయం చేయవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.F15-126020/16)

<u>శ్రీ గోగుల వెంకట రమణారావు, డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదన:-</u>

8/121- గౌరవ ముఖ్యమంత్రి గారు మాన్యశ్రీ చంద్రబాబు నాయుడు గారు భూగర్భ నీటి జలాలు అడుగంటి పోకుండా, భవిష్యత్తులో మంచినీటి అవసరాల దృష్ట్యా ఇంకుడు గుంటలు తవ్వించాలని పిలుపునిచ్చారు. కనుక నూతన గృహ నిర్మాణం చేయువారు Plan కు దరఖాస్తు చేసినపుడు ఇంకుడు గుంటలు తీయించాలని నిబంధననుపెట్టి Plan కు అనుమతి ఇవ్వవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, కో-ఆప్టెడ్ మెంబర్ గారి ప్రతిపాదన:-**

9/122- శ్రీ నందమూరి తారక రామారావు గారు భారతదేశం గర్వించదగ్గ అతికొద్ది మంది మహా నటులలో ప్రముఖుడు "విశ్వ విఖ్యాత నటసార్వభౌమ" బిరుదాంకితుడు. ఖండాంతరాలలో తెలుగు జాతి గొప్పతనాన్ని చాటి చెప్పిన తెలుగు ప్రజల ఆరాధ్య నటుడు. ఆయన ఉన్నత విద్యాభ్యాసం విజయవాడ నగరంలోని S.R.R. & C.V.R. కళాశాలలో జరిగినది.

శ్రీ నందమూరి తారక రామారావు గారు "మన దేశం" చిత్రం ద్వారా చలన చిత్ర రంగంలో ప్రవేశించి దాదాపు 350 చలన చిత్రాలలో నటించినారు. తెలుగు ప్రజలకు శ్రీ రాముడు, శ్రీ కృష్ణుడు అనగానే స్ఫురించే రూపం శ్రీ నందమూరి తారక రామునిదే. చలనచిత్ర మాధ్యమాన్ని ప్రజలను చైతన్యపరచడానికి వినియోగించుకున్న కళాకోవిదుడు ఎన్.టి.ఆర్. శ్రీ ఎన్.టి.ఆర్. బహుముఖ ప్రజ్ఞాశాలి. కేవలం నటుడి గానే కాదు రచయితగా, నిర్మాతగా మరియు దర్శకుడిగా అసమాన ప్రతిభావంతుడు.

ఎన్నో జాతీయ స్థాయి అవార్డులను, రాష్ట్రపతి అవార్డులను ఇతర ప్రతిష్ఠాత్మక పురస్కారాలను అందుకున్నారు. చలనచిత్ర రంగానికి ఆయన చేసిన సేవలకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారంతో గౌరవించినది. శ్రీ ఎన్.టి.ఆర్. C.N.N. IBN సంస్థ చేసిన "On Line" Polling లో ఈ శతాబ్దపు "భారతీయ మేటి నటుడి" గా ఎన్నికకావడం విశేషం. శ్రీ ఎన్.టి.ఆర్. నటుడిగానే కాదు, సామాజిక సేవాతత్పరుడుగా రాయలసీమ క్షామ నివారణకు "జోలెపట్టి" తెలుగునాడులో ప్రజలను మెప్పించిన మహావ్యక్తి. చైనా యుద్ధ సమయంలో ప్రధానమంత్రి సహాయ నిధి కోసం కళా ప్రదర్శనలు ఇచ్చిన వ్యక్తి. సంక్షేమ పథకాలు ప్రజలకు అందజేసిన మహావ్యక్తి. ప్రజలు మరచిపోలేని ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.ఆర్. గారి విగ్రహం తుమ్మలపల్లి క్షేత్రయ్య కళా క్షేత్రంలో ఏర్పాటు చేయవలెనని ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-**

10/123- విజయవాడ నగరములో BT మరియు CC రోడ్లు వేయు సందర్భములో డ్రైను నుంచి డ్రైను వరకు రోడ్డు నిర్మించుట వలన గత కొన్ని సంవత్సరములుగా ఉన్నటువంటి వృక్షాలను తొలగించుట వలన పర్యావరణానికి హాని కలిగే అవకాశం ఉన్నందున వృక్షాలను తొలగించరాదని ప్రతిపాదించడమైనది.

11/124- విజయవాడ నగరంలో కొత్తగా రోడ్లు వేయు సందర్భములోను, సైడు డ్రైన్లు బాగుచేయు సందర్భములోను అంచనాలలో పాడైపోయినటువంటి డ్రైన్ల బాటాలను కూడా బాగు చేయవలెనని ఉన్నప్పటికీ ఎక్కడాకూడా డ్రైన్ల బాటాలను బాగు చేయనందున మురుగునీరు పాడైపోయిన డ్రైన్లలో పారుదల కాక నిల్వ ఉండి దోమల వ్యాప్తికి కారణం అవుచున్నందున తప్పనిసరిగా పాడైపోయిన డ్రైన్ల బాటాలను బాగు చేసే విధంగా తగుచర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ ముప్పా వెంకటేశ్వరరావు, 42వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-**

12/125-విజయవాడ నగరంలో కొత్తగా ఇళ్ళు కట్టుకునే వారిని నగరపాలక సంస్థ రోడ్డు లెవల్ కంటే 2 అడుగల లోపునే గ్రౌండు ఫ్లోరు ఎత్తు ఉంచునట్లు రూలింగ్ పాస్ చేయించవలసినదిగా మరియు మెట్లు, ర్యాంపులు వారి సొంత స్థలములోనే కట్టించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

13/126- 42వ డివిజనులోని రాజగోపాలాచారి మార్కెట్ సముదాయములోని షాపులకు గత కొన్ని సం.లుగా అద్దెలు సరిగా వసూలు చేయకుండా కార్పోరేషన్‌కు నష్టము కలుగచేసినారు. కావున ఆ అద్దెలు ఎప్పటినుండి కట్టించుకొనలేదో అప్పటి నుండి ఉన్న బాధ్యులైన ఆఫీసర్లపై చర్యలు తీసుకొని మనకు రావలసిన ఎమౌంటును రికవరీ చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

14/127- 42వ డివిజనులోని హనుమాన్‌పేట నందు ప్రైవేటు ట్రావెల్స్ బస్సుల వారు ప్రతినిత్యం బస్సులను పగలు, రాత్రులు రోడ్లపైనే వుంచి కడగటం వలన రోడ్లు మొత్తం పాడైపోవుచున్నవి. రాత్రులు బస్సులు హారన్ కొట్టుట వలన ప్రజలకు నిద్ర లేక తీవ్ర అసౌకర్యమునకు గురి అగుచున్నారు. కావున ప్రైవేటు బస్సుల వారికి ప్రత్యామ్నాయ స్థలము చూపించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ గోగుల వెంకట రమణా రావు, డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదన:-**

15/128-నగరంలో చెట్లు పెంచాలంటే Tree Guards అవసరము. Tree Guards కు ఒక సైడు వి.యం.సి. అని, మరొక సైడు స్వచ్ఛంధ సేవా సంస్థల పేర్లు వ్రాసుకొని కార్పోరేషన్‌కు బహూకరించే వారికి అవకాశం కల్పించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-**

16/129-విజయవాడ నగరపాలక సంస్థలో ప్లాన్లు మంజూరు చేసినప్పుడు T.D.R బాండ్లలో జరిగిన అవకతవకల కారణంగా విజయవాడ నగరపాలక సంస్థకు కోట్ల రూపాయలలో జరిగినటువంటి నష్టాన్ని రికవరీ చేసే విధంగా తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించడమైనది.

17/130-విజయవాడ నగరంలో పారిశుధ్యం మెరుగుదలకు చనిపోయినటువంటి, ధీర్ఘకాలంగా విధులకు హాజరుకానటువంటి వారితోపాటు కొత్తగా పారిశుద్ధ్య కార్మికులను తీసుకొనవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ కావటి దామోదర రావు, 15వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-**

18/131-విజయవాడ నగరంలోని అన్ని వీధులకు తెలుగు మరియు ఇంగ్లీషు భాషలలో వీధి పేర్లను తెలియజేసే విధంగా వీధి సూచికలను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

19/132-స్వచ్ఛభారత్‌లో భాగంగా సిమ్లా నగరంలో నగరపాలక సంస్థ పరిధిలో ఎక్కడా గోడల మీద వాల్ పోస్టర్లు గానీ, డిజిటల్ బ్యానర్లు గానీ లేకుండా నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని గృహముల ప్రహరీ గోడలకు ఒకే రకమైన రంగుతో నిజమైన స్వచ్ఛభారత్ నగరం అనిపించే రీతిగా ఉన్నందున, విజయవాడ నగరంలో కూడా గోడల మీద వాల్ పోస్టర్స్‌ను మరియు విచ్చలవిడిగా కట్టుచున్నటువంటి డిజిటల్ బ్యానర్లపై అధిక అపరాధ రుసుమును వసూలుచేసి పూర్తిగా నిర్మూలించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ ముప్పా వెంకటేశ్వరరావు, 42వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-**

20/133- 42వ డివిజనులోని అలంకార్ సెంటర్ నందు వున్న పాత బ్రిడ్జి పాడైపోయి శిధిలావస్థకు చేరుచున్నది. ఆ వంతెన గుండా విపరీతంగా ట్రాఫిక్ ఉండుట వలన అలంకార్ సెంటర్ నందు యాక్సిడెంట్స్ జరుగుచున్నవి. కావున, "ఉడా" ఆఫీసు ఎదురుగా ఉన్న రోడ్డు నుండి సాంబమూర్తి రోడ్డులోని హోటల్ ఐలాపురం రోడ్డునకు ఒక డబుల్ బ్రిడ్జి నిర్మించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

21/134- 42వ డివిజనులో ఏలూరు లాకుల సెంటర్ నందు కల కొతా పూర్ణానందం గారి పేరున గల కాంప్లెక్స్ మరియు హోటల్ లాడ్జి మరియు కళ్యాణ మండపమునకు గత 60 సం.లుగా మునిసిపల్ టాక్స్ విధించుట లేదని తెలిసినది. కావున వెంటనే మునిసిపల్ టాక్స్ విధించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

22/135- 42వ డివిజనులోని అనేక చోట్ల రోడ్లపై ఆక్రమణలు పెరిగిపోయి ట్రాఫిక్ వలన ప్రజలు తీవ్ర యిబ్బందులు పడుచున్నారు. చిన్న చిన్న షాపుల వారు రోడ్లను ఆక్రమించి వ్యాపారం చేసుకొనుట వలన ప్రజలకు వచ్చే యిబ్బందుల దృష్ట్యా 42వ వార్డులోని అటువంటి వాటిని తొలగించవలసినదిగా ప్రతిపాదించడమైనది. తొలగించిన చోట మరల పెట్టకుండా చూడవలసినదిగా ప్రతిపాదించడమైనది.

23/136- విజయవాడ నగరంలో ప్రైవేటు స్థలములకు ఎదురుగా కార్పోరేషన్ రోడ్లపై పార్కింగ్ వేలంపాట వేయుట వలన ఆ బిల్డింగు షాపులలో ఉన్నవారు తీవ్ర యిబ్బందులు పడుచున్నారు. కావున, అటువంటి పార్కింగ్ వేలంపాటలను ఆపవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-**

24/137-విజయవాడ నగరం వివిధ ప్రాంతాల నుండి 8 వేల కుటుంబాలను వై.ఎస్.ఆర్. కాలనీ (జక్కంపూడి) తదితర ప్రాంతాలకు తరలించి శాశ్వత నివాస గృహాలు కేటాయించడం జరిగింది. గత 25 సం.ల నుండి అజిత్‌సింగ్ నగర్ నందు (రిహాబిలిటేషన్) పునరావాసం కల్పించబడిన నివాస గృహ లబ్దిదారులకి వ్యక్తిగత పట్టాలిచ్చుట, రిజిస్ట్రేషన్ సదుపాయం కల్పించుట జరుగుచున్న విధంగానే పైన పేర్కొన్న వై.ఎస్.ఆర్.కాలనీ, వాంబే కాలనీ తదితర నివాస గృహాలకు కూడా వ్యక్తిగత పట్టాలిచ్చి రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

25/138- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన వివిధ పాఠశాలలు, హైస్కూల్సు నందు మరుగుదొడ్ల రిపేర్లు చేపట్టాల్సి ఉన్నవి. అలాగే మంచినీటి సదుపాయాలు కల్పించవలసి ఉన్నది.

కావున, నగరపాలక సంస్థకు చెందిన అన్ని పాఠశాలలు, హై స్కూల్సు నందు మరుగుదొడ్ల రిపేర్లు చేపట్టి డ్రైనేజి సమస్యలు పరిష్కరించాలనీ మరియు మంచినీరు సప్లయి కొరకు వాటర్ ట్యాంకర్లు ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

26/139- విజయవాడ నగరంలోని వివిధ ప్రాంతాల నుండి తొలగింపబడిన నివాస ప్రజలకు వై.ఎస్.ఆర్.కాలనీ (జక్కంపూడి) నందు నివాస గృహాలు కేటాయించడం జరుగుచున్నది. అక్కడ మంచినీటి, డ్రైనేజి సమస్యలు తీవ్రంగా ఉన్నవి. కావున, వెంటనే మంచినీటి సమస్య, డ్రైనేజీ సమస్య పరిష్కరించుటకు తగు చర్యలు చేపట్టాలని ప్రతిపాదించడమైనది.

అలాగే వై.ఎస్.ఆర్.కాలనీ అపార్టుమెంట్లు మధ్య ప్రాంతాలలో వివిధ చోట్ల పెద్ద పెద్ద గోతులున్నవి. వర్షాకాలంలో ఆ గోతులందు నీరు చేరితే పిల్లలు, వృద్దులు ప్రమాదాలకు గురి అగు అవకాశాలున్నవి. కావున, వెంటనే గోతులన్నింటినీ కూడా మట్టితో పూడ్చి వేయుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

27/140- విజయవాడ నగర ప్రజలకి కృష్ణానది ప్రక్కన హెడ్ వాటర్ వర్క్సు నుండి మంచినీరు సప్లయి చేయుచున్నారు. ప్రతి సంవత్సరం వేసవి కాలం కృష్ణానది ఎగువ భాగం నీటి మట్టం తక్కువగా ఉన్న సమయంలో మంచినీరు సప్లయిలో పొల్యూషన్ సమస్యలు ఏర్పడి నగర ప్రజలు భయాందోళనలకు గురి అవుచున్నారు. ప్రతి సంవత్సరం కూడా యిలాంటి సమస్య ఉత్పన్నం కావడం జరుగుచున్నది. కావున, మంచినీరు సప్లయిలో పొల్యూషన్ సమస్యలు ఏర్పడకుండా శాశ్వత పరిష్కార మార్గం చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

28/141- విజయవాడ నగరం వివిధ ప్రాంతాల నుండి తొలగించబడిన నివాస ప్రజలకు వై.ఎస్.ఆర్.కాలనీ (జక్కంపూడి) నందు శాశ్వత నివాస గృహాలు కేటాయించుచున్నారు. అక్కడ పేద, మధ్య తరగతి ప్రజలకు వైద్య సేవలు అందించుటకు హాస్పటల్ బిల్డింగ్ నిర్మించడం జరిగినది. కానీ యిప్పటివరకు డాక్టరుని, సిబ్బందిని నియమించి హాస్పటల్ ప్రారంభించబడలేదు. దీనివలన

8,000 కుటుంబాలకు చెందిన 20 వేల మంది నివాస ప్రజలు వైద్య సేవలు లేక పలు యిబ్బందులు ఎదుర్కొనుచున్నారు.

కావున, వై.ఎస్.ఆర్.కాలనీ (జక్కంపూడి) నందు హాస్పటల్ ప్రారంభించి డాక్టర్లు మరియు సిబ్బందిని నియమించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

29/142- విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయము నందున్న వివిధ విభాగాలకు సంబంధించిన ముఖ్యమైన ఫైల్సు బిల్డింగ్ శ్లాబు లీకేజీల వలన వర్షం నీరుపడి పాడవుచున్నవి. ముఖ్యంగా యింజనీరింగ్, పబ్లిక్ హెల్త్, పరిపాలనా విభాగం (C సెక్షన్), విద్యా మరియు ఎకౌంట్సు సెక్షన్లు ఉన్న బిల్డింగ్ నిర్మించినప్పటి నుండి తగిన రిపేర్లు చేపట్టక పోవడం వలన వర్షా కాలంలో వర్షం నీరు క్రిందకు పడుచూ ఫైల్సు చెడిపోవుచున్నవి. దీనివలన నగరపాలక సంస్థ ఉద్యోగులు తీవ్ర భయాందోళనలకు గురి అవుచున్నారు.

కావున, నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం బిల్డింగ్‌ను శ్లాబును యుద్ధ ప్రాతిపదికన రిపేర్లు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

30/143-విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ హాలు ఎదుట భారత జాతిపిత మహాత్మాగాంధీ గారి కాంస్య విగ్రహమును కనకదుర్గా ఫ్లై-ఓవరు నిర్మాణమునకు అడ్డు వస్తుందని తొలగించడం జరిగినది. సదరు విగ్రహమును భద్రపరచకుండా నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో అక్రమ ఆక్రమణ నిర్మూలన వస్తువులు పడవేసినట్లు నిర్జన ప్రదేశంలో పడవేయడం చాలా విచారకరమైన సంఘటనగా, నగరంలోని గాంధేయ వాదులు, అభ్యుదయ ప్రజాతంత్ర వాదులు, స్వాతంత్ర్య సమర యోధులు తమ మనో భావాలకు బాధ కలిగిస్తున్నారని ప్రకటించుచున్నారు.

కావున, నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట నుండి తొలగించబడిన మహాత్మాగాంధీ గారి విగ్రహమును విక్టోరియా (బాపు) మ్యూజియం నందు గానీ, స్వాతంత్ర్య సమర యోధుల స్మారక మ్యూజియం నందు గానీ, నగరపాలక సంస్థకు చెందిన గాంధీ పార్కు నందు గానీ సురక్షిత ప్రదేశాల నందు భద్రపరచి, కనకదుర్గా ఫ్లై-ఓవరు నిర్మాణం పూర్తి అయిన పిదప నగరపాలక సంస్థ కార్యాలయమునకు సమీపంలో మరలా పునఃప్రతిష్ట చేయుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

31/144- విజయవాడ నగరం వివిధ ప్రాంతాల నుండి తొలగించబడిన నివాస గృహాల ప్రజలకి అజిత్‌సింగ్‌నగర్ నందు శాశ్వత నివాస గృహాలు కేటాయించడం జరిగింది. వారి నివాస గృహాలను పట్టాలిచ్చి రిజిస్ట్రేషన్ సౌకర్యం నగరపాలక సంస్థ ద్వారా గత 25 సంవత్సరాల నుండి చేపట్టి పూర్తి చేయుచున్నారు. నగరపాలక సంస్థ పట్టాలు రిజిస్ట్రేషన్ చేయు ప్రక్రియ నిలుపుదల చేయడం వలన అనేక నివాస గృహ లబ్దిదారులు రిజిస్ట్రేషన్ సౌకర్యం పొందలేక పలు యిబ్బందులు పడుచున్నారు. కావున నగరపాలక సంస్థచే రిహాబిలిటేషన్ కల్గించబడిన అజిత్‌సింగ్‌నగర్‌లో నివాస గృహాల పట్టాలు రిజిస్ట్రేషన్ పొందుటకు తగు చర్యలు పునఃప్రారంభం చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

32/145- విజయవాడ నగరంలోని వివిధ ప్రాంతాల నుండి తొలగించబడిన నివాస గృహాల ప్రజలకి వై.ఎస్.ఆర్.కాలనీ (జక్కంపూడి) నందు శాశ్వత నివాస గృహాలు కేటాయించడమైనది. అక్కడ ఉన్న అపార్టుమెంట్స్ నందు 1 నుండి 53 బ్లాకుల వరకు కరంటు మీటర్లు లేకుండా కరంటు సప్లయి తాత్కాలికంగా మాత్రమే ఏర్పాటు చేయబడినది. కావున నగరపాలక సంస్థ వారు APSPDCL వారితో సంప్రదించి కరంటు మీటర్లు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాటు చేయునట్లు వెంటనే తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ గోగుల వెంకట రమణారావు, డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదన:-**

33/146- ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భముగా గౌరవ ముఖ్యమంత్రి గారు మాన్యశ్రీ చంద్రబాబు నాయుడు గారి సూచనల మేరకు విజయవాడ నగరంలో ఇంకా ఎక్కువ చెట్లు అన్ని డివిజన్లలో నాటే కార్యక్రమం చేపట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-**

34/147- విజయవాడ నగరపాలక సంస్థ వివిధ పాఠశాలలు, రీడింగ్ రూము లందు వాచ్‌మెన్, ఆయాలుగా షుమారు 43 మంది గత 20 సం.ల నుండి ఫుల్ టైమ్ కంటింజెంట్ కార్మికులుగా ప్రతి దినం 8 గంటలు పని చేయుచున్నారు. కానీ వారికి చెల్లిస్తున్న నెల వేతనం కేవలం రూ.2,600/- మాత్రమే. ఆ వేతనంతో యింటి అద్దె, కుటుంబ జీవనం సాగడం కష్టంతో కూడుకున్నది. రాష్ట్ర కార్మిక సంస్థ ప్రైవేటు సంస్థ లందు అమలు జరుపబడుచున్న అతి తక్కువ వేతనం నెలకు రూ.7,937/-లుగా ఉన్నది. రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థలలో పని చేయుచున్న ఉద్యోగ కార్మికులకు జిల్లా కలెక్టరు గారి ఆధ్వర్యంలో కనీస వేతనాలు నిర్ణయించు కమిటీ ప్రతి సంవత్సరం వేతనాలు సవరిస్తూ ఉత్తర్వులు యిచ్చి అమలు జరుపుచున్నది. కావున నగరపాలక సంస్థను నమ్మి గత 20 సం.ల నుండి ఫుల్ టైమ్ కంటింజెంట్ కార్మికులుగా పాఠశాల లందు వాచ్‌మెన్, ఆయాలుగా పని చేయుచూ ప్రస్తుతం నెలకు రూ.2,600/-లు చెల్లింపు జరుపబడుచున్న 43 మంది కార్మికుల వేతనాలను జిల్లా కలెక్టరు గారి ద్వారా అమలు జరుపుటకు కనీస వేతనాల సవరణ ఉత్తర్వుల ప్రకారం వారి వేతనాలు సవరించి అమలు జరుపుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

35/148- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రాధమిక పాఠశాలలను హేతుబద్ధీకరణ (రేషనలైజేషన్) పేరుతో కొన్ని పాఠశాలల తొలగింపు చర్యలు చేపట్టాలని ప్రయత్నించడం సరైన విధానం కాదు. ఈ ప్రక్రియ వలన విద్యా హక్కు చట్టం సమర్ధవంతంగా అమలు జరుపుటకు విఘాతం ఏర్పడి పేద, మధ్య తరగతికి చెందిన బాలబాలికలు అక్షరాస్యతకు దూరంగా నెట్టబడతారు.

కావున, రాష్ట్ర ప్రభుత్వం ప్రాధమిక పాఠశాలల హేతుబద్ధీకరణ చర్యను ఉపసంహరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

36/149-విజయవాడ నగరం మహాత్మా గాంధీ రోడ్డు స్వరాజ్య మైదానం నందు రాష్ట్ర ప్రభుత్వంచే ప్రప్రధమంగా రైతు బజారు ఏర్పాటు చేయబడినది. రైతుబజారు నగర ప్రజలకీ, రైతు సోదరులకీ మధ్య దళారీ వ్యవస్థ లేకుండా ప్రజా ప్రయోజనాలు పొందబడి అనేక ప్రాంతాలలో రైతు బజార్ల ఏర్పాటుకి నాంది అయినది. కావున రైతు బజారు ఆధునీకరణ పద్ధతిలో షాపుల నిర్మాణం కొరకు యిటీవల షుమారు కోటి రూపాయలు ప్రజాధనం వెచ్చించి పున:నిర్మాణం చేసి ప్రారంభించడం కూడా జరిగినది. కానీ అనతికాలంలోనే స్వరాజ్య మైదానంలోని రైతుబజారుని సాంబమూర్తి రోడ్డు రైవస్ కాలువ ప్రక్కకు మార్పు చేయు ప్రయత్నాలు ఉపసంహరించి ప్రస్తుత రైతుబజారుని యధాస్థితిగా స్వరాజ్య మైదానంలోనే కొనసాగించాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ ముప్పా వెంకటేశ్వరరావు, 42వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-**

37/150-విజయవాడ నగరంలో కొన్ని వందల ఆవులు రోడ్లపై నడచుచూ, పడుకొని ఉండుట వలన ట్రాఫిక్‌కు తీవ్ర ఇబ్బందులు కలుగుచున్నవి. వాటినన్నింటికీ ఎక్కడైనా 10 ఎకరముల స్థలమును రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేటాయించి వాటిని కార్పోరేషన్ తరపున పోషించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీనెల్లిబండ్ల బాలస్వామి, 21వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-**

38/151- 21వ డివిజన్ ఏలూరు రోడ్డులో పెయిడ్ పార్కింగ్ ఏర్పాటు చేసినారు. ఆ పార్కింగ్ వలన ప్రజలు తీవ్ర అసౌకర్యమునకు గురియగుచున్నారు. గతములో 2002వ సం.ములో రోడ్డు వైడనింగ్‌నకు షుమారు 50 గజాల నుండి 100 గజాల వరకు స్థానిక వ్యాపారస్తులు ప్రజల

ఉపయోగార్థము ఇచ్చిన స్థలములోనే వి.యం.సి. వారు పెయిడ్ పార్కింగ్ వ్యాపారము మొదలుపెట్టినారు. కానీ, వి.యం.సి. పెయిడ్ పార్కింగ్ పేరున వారి షాపుల లోపలకు వారు కూడా ప్రవేశించటానికి అవకాశము లేకుండా వాహనములుపెట్టి వారి వ్యాపారములు నష్టపరుస్తున్నారు కావున సదరు పెయిడ్ పార్కింగ్‌ను రద్దుపర్చవలసినదిగా తెలియజేయుచూ ఏలూరు రోడ్డులోని షాపు ఓనర్స్, టెనెంట్స్ మరియు వర్కర్స్ వారి లేఖ యందు తెలియపర్చినారు. కావున, వాళ్ళ యందు దయవుంచి ఈ పెయిడ్ పార్కింగ్ రద్దుపర్చవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. సదరు విషయముపై ఏలూరు రోడ్డు వ్యాపారస్తుల సంతకములతో కూడిన దరఖాస్తు యిందుతో జతచేయడమైనది.

39/152- 21వ డివిజన్ లెనిన్ సెంటర్ నందు పోలీస్ ఔట్ పోస్టు వెనుక భాగాన వున్న షుమారు 30 గజాల స్థలం నిరుపయోగంగా ఉన్నది. దానిని అద్దెకు గాని లీజుకు గాని ఇచ్చినట్లైతే కార్పోరేషన్‌కు తగిన ఆదాయం వచ్చును. Anu Riding Fun World అనే సంస్థ వారు ఆ స్థలమును అద్దెకు గాని లీజుకు గాని ఇవ్వమని అడుగుచున్నారు. ఆ సంస్థ వారు పిల్లలకు ఆహ్లాదం కలిగించే విధంగా, మానసిక ఉల్లాసం కలిగించే విధంగా పి.వి.ఆర్. మరియు పి.వి.పి. షాపింగ్ మాల్స్‌లోవలె గేమ్స్‌ను ఏర్పాటుచేసి వ్యాపారము చెయ్యాలని అనుకుంటున్నారు. ఇటీవల రాజధాని అయిన తరుణంలో ఇలాంటి సంస్థల అవసరం ఎంతైనా ఉన్నది. అంతే కాకుండా పర్యాటక రంగం అభివృద్ధి చెందే విధంగా కూడా పైన పేర్కొనబడిన గేమ్స్ సంస్థ అవసరం ఎంతైనా వున్నది. కావున, దీనిని పరిశీలించి ఆ స్థలమును అద్దెకు గాని లీజుకు గాని పై సంస్థ వారికి కేటాయించవలసినదిగా కోరుచున్నాను. Anu Riding Fun World యొక్క లేఖను ఇందుతో జతపర్చుచున్నాను.

**శ్రీ చందన సురేష్, 24వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-**

40/153- 24వ డివిజన్‌నందు గల స్వర్గపురి నందు ఎలక్ట్రికల్ చిమ్నీ పూర్తిగా పాడైపోవుట వలన సరిగా పనిచేయడం లేదు. కోయంబత్తూరు నుండి వచ్చిన వారు పరిశీలించడం జరిగినది. త్వరగా అంచనాలు పూర్తిచేసి త్వరతగతిన మిషన్ మరలా పూర్తి కండీషన్‌లో పనిచేయునట్లు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ గోగుల వెంకట రమణారావు, డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదన:-**

41/154- ప్రజల సౌకర్యార్థం పౌర సేవా పత్రమును సమర్థవంతంగా అమలు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి పిన్నమనేని శివరంజని, 1వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-**

42/155- 1వ డివిజనులో షిర్డిసాయినగర్ కాలనీ, ప్రశాంత్ కాలనీ లో సైడ్ డ్రైన్లు లేక వర్షాలు వచ్చినప్పుడు నీరు నిల్వ ఉండి దోమలు రావటం జరుగుతున్నది. దోమల వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కాలనీల వాళ్ళు వారి నిత్యావసరములకు వాడుకునే నీళ్ళు కూడా ఇంటి ముందే నిల్వ ఉండటం వలన చాలా ఇబ్బందులు పడుతున్నారు. కనుక స్ట్రామ్ వాటర్ డ్రైన్ ప్రాజెక్టు క్రింద డ్రైన్లు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

43/156- 1వ డివిజను పరిధిలో ఉన్న దీపా నివాస్ ఆపోజిట్‌లో ఉన్న రోడ్డుకు శ్రీ కొల్లి సురేంద్రబాబు కాలనీగా పేరును పెట్టుకొనుటకు కౌన్సిల్ ద్వారా ప్రతిపాదించడమైనది.

44/157- 1వ డివిజనులో బుడమేరు వంతెన దగ్గర నుండి నున్న వెళ్ళే రోడ్డు బాగా పాడయిపోయినది. ఈ ప్రక్కన అంధ బాలల స్కూలు విజయభేరి డెఫ్ అండ్ డమ్ స్కూల్ మడోనా ఈ రోడ్డు ప్రక్కన ఉన్నాయి. కనుక పిల్లలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వ్యవసాయమునకు వెళ్ళే రైతులకు కూడా దారి కావటం చేత రైతులకు కూడా ఇబ్బందిగా ఉన్నది. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని కొత్త రోడ్డు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

45/158- ప్రశాంత్‌నగర్ కాలనీలో కొత్తగా రోడ్డు వేయవలసినదిగా కోరుతున్నాను. ఇప్పుడే డెవలప్ అవుతున్న ఏరియా అవటం వలన కొత్తగా ఇళ్ళు నిర్మించుకున్న వారికి రహదారి సరిగా లేక నడవడానికి వాహనాలకు కూడా ఇబ్బందిగా ఉన్నందున రోడ్డును పొడిగించుచూ కొత్తగా వేయవలసినదిగా కోరుతున్నాను.

46/159- BRTS రోడ్డు ప్రక్కన మధురానగర్ ఏరియాలో కొత్తగా నిర్మాణం చేసిన వంతెన మీద లైట్లు లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కనుక లైట్లు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి బుగతా ఉమా మహేశ్వరి, 56వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-**

47/160- 56వ డివిజనులోని వాంబేకాలనీ Excel Plant నందు వాటర్ ట్యాంకు పైన సెల్ టవర్‌ను పెట్టి యున్నారు. అక్కడి ప్రజలు దానిపై ఎన్ని కంప్లైంటులు యిచ్చినా దానిని తొలగించుట లేదు. కావున దానిని చర్చించుటకు కౌన్సిల్ నందు తీర్మానం పెట్టి ఆమోదించిననూ, దానిని యింత వరకు కార్పోరేషన్ వారు తొలగించలేదు. కావున, వీలైనంత త్వరగా దానిపై నుండి సెల్ టవర్‌ను తొలగించుటకు ప్రతిపాదించడమైనది.

**శ్రీసిద్దెం నాగేంద్రరెడ్డి, కో-ఆప్టెడ్ మెంబర్ గారి ప్రతిపాదన:-**

48/161- నగరములో ఉత్పత్తి అవుతున్న వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో నిర్మూలన చేయుటకుగాను నున్న గ్రామంలో 100.34 ఎకరములను ఎక్వైర్ చేసి నగరపాలక సంస్థకు అప్పగించుటకుగాను ది.18-1-2009 వ సం.లో 12వ ఆర్థిక సంఘం నిధులు రూ.9.015 కోట్ల రూపాయలను రెవెన్యూ డిపార్టుమెంటు వారికి చెల్లించుట జరిగినది. కానీ యింత వరకు స్థల సేకరణ కార్యరూపం దాల్చలేదు. కావున సదరు నిధులను వెనుకకు తెప్పించి నగరపాలక సంస్థే స్వయముగా నగరమునకు 30 లేక 40 కిలోమీటర్ల దూరములో స్థల సేకరణ చేయుటకు గానీ లేదా వీలునుబట్టి సదరు నిధులను పారిశుధ్య అవసరమునకు వినియోగించుటకు గాను తీర్మానించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ యేదుపాటి రామయ్య, 28వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

49/162- 28వ డివిజనులోని టీచర్స్ కాలనీ, టెలిఫోను కాలనీ, శ్రీ నారా చంద్రబాబు నాయుడు రైతు బజారు రోడ్డు నందు కరంటు పోల్స్ తక్కువ ఎత్తులో ఉన్నందున విద్యుత్ స్తంభాలు మార్పించాలని ప్రతిపాదించడమైనది.

50/163- 28వ డివిజనులోని New HIG పరిధిలోని కృష్ణ మందిరం రోడ్డును పోలీసు స్టేషన్ మెయిన్ రోడ్డుకు కలుపుతూ రోడ్డు నిర్మించాలని ప్రతిపాదించడమైనది.

51/164- భవానీపురం క్రాంబే రోడ్డు నుండి చర్చి సెంటర్ (భవానీపురం ఎన్.టి.ఆర్ సెంటర్‌కు) వెళ్ళే మార్గం మధ్యలో శివాలయం సెంటర్‌లో 4 రోడ్ల కూడలి ఉన్నందున సర్కిల్ ఏర్పాటు చేయాలనీ, హై మాస్ట్ లైటింగ్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించడమైనది.

52/165- 28వ డివిజనులో అత్యంత మురికివాడగా వున్న దర్గా ప్రాంతాలలో 90% ముస్లిమ్‌లు నివసిస్తున్నారు. కానీ ఆ ప్రాంతం అభివృద్ధి చెందక రోడ్లు, డ్రైనేజీల వ్యవస్థ సవ్యంగా లేకపోవడం వలన మంచినీటి వ్యవస్థ కూడా సరిగా లేకపోవడం వలన ఆ ప్రాంతమునకు ప్రత్యేకంగా నిధులు కేటాయించాలనీ, దర్గా దిగువ ప్రాంతంలో కొత్తగా రోడ్డు నిర్మించాలనీ, డ్రైనేజీ వ్యవస్థను హైదరాబాద్ రోడ్డుకు కాకుండా HB Colony వైపుకు క్రొత్త డ్రైనేజీలను, రోడ్లను నిర్మించాలని ప్రతిపాదించడమైనది.

53/166- 28వ డివిజనులోని హౌసింగ్ బోర్డు కాలనీ నందు హౌసింగ్ బోర్డు వదిలిన ఖాళీ స్థలాలు (కార్నర్ ముక్కలు) మన కార్పోరేషన్ పరిధిలో వున్న స్థలాలను వేలంపాట నిర్వహించి కార్పోరేషన్ వారికి ఆదాయం చేకూర్చి మరియు స్థలాల పరిరక్షణ చేయాలని ప్రతిపాదించడమైనది.

54/167- 28వ డివిజనులో ఎక్కువ ఖాళీ సైట్‌లు (పార్కు) ఉన్నందున ఈ ప్రాంత ప్రజల కోరిక మేరకు లైబ్రరీ కొరకు మరియు విశ్రాంత ఉద్యోగులు, సామాజిక వర్గాల సమావేశాలకు ఆ స్థలమును కేటాయించాలని ప్రతిపాదించడమైనది.

55/168- 28వ డివిజనులోని హెచ్.బి.కాలనీ నందు క్రొత్తగా నిర్మించిన హౌసింగ్ బోర్డు వారి సిద్ధి ఫ్లాట్స్ దగ్గర తూర్పు, పడమర రోడ్లకు BT రోడ్డు వేయాలని ప్రతిపాదించడమైనది.

56/169- భవానీపురం చర్చి సెంటర్ (భవానీపురం NTR సెంటర్) లో సంప్‌కి ఆనుకొని ఉన్న ప్రాంతంలో విపరీతమైన బడ్డీకొట్లతో రోడ్డును ఆక్రమిస్తున్నారు. కావున మనకు కార్పోరేషన్ స్థలంలో కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణం చేయాలని ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-</u>**

57/170- విజయవాడ నగరంలో వివిధ రోడ్ల సైడు డ్రైన్లలో వున్న సిల్ట్ తొలగింపు చర్యలు వేగవంతం చేయాలని, వర్షా కాలంలో ప్రబలే సీజనల్ అంటు వ్యాధులు, విష జ్వరాల నివారణకు మరియు దోమల నిర్మూలన కొరకు ముందస్తు చర్యలు గైకొనుటకు నగరపాలక సంస్థ అధికారులు తగు ప్రణాళికలు రూపొందించి అమలు జరుపుటకు తగు చర్యలు చేట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

సెక్రటరీ i/c.,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
అందరు వార్డు మెంబర్లకు, కో-ఆప్షన్ సభ్యులకు మరియు ఎక్స్-అఫిషియో మెంబర్లకు,

నకలు:- మేయరు గారికి,
,, డిప్యూటీ మేయరు గారికి,
,, అందరు సూపరింటెండెంటులకు,
,, అందరు శాఖాధిపతులకు,
,, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ గారికి,
,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
,, కమీషనర్ గారి టేబుల్‌నకు,
,, నోటీసు బోర్డునకు.

## విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88(జె) ననుసరించి సప్లిమెంటరీ ఎజెండాలోని అదనపు అంశములు

***

**శ్రీ చందన సురేష్, 24వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు :-**

58/171- 24వ డివిజను నందు ఎస్.వి.రెడ్డి ఎలిమెంటరీ స్కూలు నందు అండర్ గ్రౌండ్ డ్రైనేజి మరియు మంచినీటి సరఫరా చేయు పైపులు పూర్తిగా పాడైపోయినవి. కావున వాటని తీసివేసి వాటి ప్రాంతములో నూతన పైపు లైన్లు వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

59/172- 24వ డివిజను నందు గల స్వర్గపురిలో గ్రీనరీ పూర్తిగా బాగుండలేదు. ప్రతిరోజూ ఎంతో మంది ఈ ప్రదేశానికి వస్తూ ఉంటారు. కాబట్టి, ఈ ప్రాంతాన్ని గ్రీనరీ డెవలప్ చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన :-**

60/173- విజయవాడ నగరం కృష్ణలంక ప్రాంతం నందు 6 డివిజన్లకు సంబంధించి షుమారు 2 లక్షల జనాభా నివసిస్తున్నారు. కృష్ణలంక ప్రాంతం నుండి నిత్య జీవనాధార అవసర రీత్యా నగరంలోనికి రాకపోకలు నేషనల్ హైవే రోడ్డు దాటుతూ నిర్వహించవలసియున్నది. ప్రస్తుతం నేషనల్ హైవేని 4 రోడ్లుగా నిర్మాణం జరుపుచున్నారు. గతంలో పశువుల హాస్పటల్ జంక్షన్, అమెరికన్ హాస్పటల్ జంక్షన్, ఫైర్ స్టేషన్ జంక్షన్, బస్ స్టాండు జంక్షన్‌ల 4 ప్రాంతాలలో సబ్-వేలు నిర్మాణం చేపట్టాలని తీర్మానించి ఉన్నప్పటికీ నేడు ఫైర్ స్టేషన్ జంక్షన్ వద్ద ఒక్క ప్రాంతంలో మాత్రమే సబ్-వే నిర్మాణం చేయుచున్నారు. దీనివలన రాబోవు కాలంలో ఈ సబ్-వేలో కూడా ట్రాఫిక్ యిబ్బందులు ఎదుర్కొనవలసి వస్తున్నది. కావున, వెంటనే బస్ స్టాండు జంక్షను, అమెరికన్ హాస్పటల్ జంక్షను, పశువుల హాస్పటల్ బ్రిడ్జి జంక్షన్ల వద్ద 3 ప్రాంతాలలో కూడా సబ్-వేల నిర్మాణం చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి పైడిమాల సుభాషిణి, 41వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన :-**

61/174- 41వ డివిజను నందు కర్లపాలెం వారి వీధి, లక్ష్మణరావు వీధి, గంటి వారి వీధి, జోసఫ్ వీధి, గుర్రాల వారి వీధి 60 సంవత్సరముల క్రితం వేసినటువంటి అండర్ గ్రౌండ్ పైపు లైన్లు పాడైపోయినవి. వాటిని తీసి వాటి ప్రదేశములో కొత్త పైపు లైన్లు వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి వీరమాచినేని లలిత, 19వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు :-**

62/175- 19వ డివిజనులో కుట్టు శిక్షణా కేంద్రం లేక డివిజనులో పేద ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. వారి జీవనోపాధికి కుట్టుశిక్షణా కేంద్రం పెట్టి వారికి సహాయపడవలసినదిగా, త్వరితంగా కేంద్రం ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

63/176- 19వ డివిజనులోని నేతాజీ వీధి, శ్రీనివాసరావు వీధి, బంకపల్లి వారి వీధి, బారిష్టర్ వీధి, కస్తూరిబాయిపేటలోని ఈ నాలుగు రోడ్ల క్రాస్ రోడ్లు వర్షాకాలంలో వర్షాలు పడినపుడు నీళ్ళు నిలిచి నడవటానికి ఇబ్బందిగా ఉంది. రోడ్లు కుంగి పాడైనవి. కావున, ఈ రోడ్లు CC లేయర్స్ వేయించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

64/177- 19వ డివిజనులోని మెట్రో ఎదురు కొండపైన ఇజ్జాడ వారి వీధి కొండ పైకి 7 రోడ్లు. ఆ రోడ్ల మెట్ల మార్గంలో మెట్లు పాడై పగిలి కుంగిపోయి ఉన్నాయి. దానివల్ల డ్రైనేజి లైన్లు పాడై ఎక్కి దిగే వారికి చాలా ఇబ్బందిగా ఉన్నది. మెట్ల రిపేర్లు త్వరితంగా చేయించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన :-**

65/178- విజయవాడ నగరంలోని VMC జిల్లా పరిషత్, ఎయిడెడ్, ఇతర కేంద్ర, ప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలన్నింటిలోను ప్రతి రోజు నిర్బంధ యోగా నిర్వహించే విధంగా తగు సూచనలు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి షేక్ బీజాన్‌బి, 36వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు :-**

66/179- ఎన్నో ఏళ్ళ క్రితం నిర్మాణం జరిగి ప్రస్తుతం డివిజనులోని కల్వర్టులన్నీ శిధిలావస్థలో ఉండి స్థానికులు తీవ్ర అసౌకర్యానికి గురి అవుతున్నారు. కావున డివిజనులోని కల్వర్టులను సత్వరమే నిర్మించాలని ప్రతిపాదించడమైనది.

67/180- 36వ డివిజను ఇస్రాయిల్ వీధిలో CC రోడ్డు నిర్మించాలని ప్రతిపాదించడమైనది.

68/181- ఏనుగుల వారి వీధిలో CC రోడ్డు నిర్మించాలని ప్రతిపాదించడమైనది.

69/182- 36వ డివిజను చింతలమాలపల్లి కమ్యూనిటీ హాలు కొండ ప్రాంతంలో "రిటైనింగ్ వాల్" నిర్మించాలి.

70/183- ఫోర్‌మెన్ బంగ్లా కొండ ప్రాంతంలోని దుర్గ గుడి వీధి కొండ ప్రాంతంలో సైడు డ్రైన్లు నిర్మించాలనీ, పాడైపోయిన సైడు డ్రైన్లు బాగు చేయాలనీ మరియు మెట్లు నిర్మించాలని ప్రతిపాదించడమైనది.

71/184- చింతలమాలపల్లి కమ్యూనిటీ హాలు కొండ ప్రాంతంలో పాడైపోయిన సైడు డ్రైన్లు, మెట్లు నిర్మించాలి.

72/185- డివిజనులోని 6 పంపుల బావి సెంటర్ ప్రభుత్వ పాత శానిటేషన్ భవనం ప్రస్తుతం శిధిలావస్థలో ఉండి ఖాళీగా ఉంది. దీనిలో ఉన్న ఆయుర్వేద ఆసుపత్రికి రోగులు లేక సిబ్బంది పని లేకుండా ఉన్నారు. కావున ఈ స్థలంలో స్థానికులకు ఉపయోగపడే విధంగా కమ్యూనిటీ హాలు నిర్మించాలని ప్రతిపాదించడమైనది.

73/186- 36వ డివిజనులో కొత్త ఎలక్ట్రికల్ పోల్స్ అలాగే స్ట్రీట్ లైట్లు అనేక వీధులలో అవసరం ఉంది. కావున ఎక్కడైతే స్థంభాలు మరియు కొత్త స్ట్రీట్ లైట్లు అవసరమో వాటిని ఏర్పాటు చేయాలని ప్రతిపాదించడమైనది.

**శ్రీ గండూరి మహేష్, 47వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు :-**

74/187- విజయవాడ నందు B ఫారమ్, D ఫారమ్ ఇళ్ళ ఆస్తి పన్ను యొక్క పేరు మార్పును వాటర్ మరియు డ్రైనేజి టాక్సుల మీద పేరు మార్పులు చేయు విధంగా చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించడమైనది.

75/188- విజయవాడ రాష్ట్ర రాజధాని అయినందున మధ్యతరగతి కుటుంబాల వారు ఎంతో మంది నగరంలో అద్దెకు ఉంటున్నారు. కానీ ఇటీవల కాలంలో అద్దెలు బాగా పెరగటంతో మధ్యతరగతి

కుటుంబీకులు ఎంతో ఇబ్బంది పడుతున్నారు. కావున, అద్దెలను నియంత్రించే విధంగా కార్పోరేషన్ తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించడమైనది.

76/189- రాష్ట్ర రాజధాని అయిన తరుణంలో విజయవాడలో ట్రాఫిక్ బాగా పెరిగినది. ఆవులు రోడ్డుకు అడ్డంగా పడుకోవడం మరియు వాహనాలకు అడ్డు పడటం వలన ఆవులకు రక్షణ లేకపోవడం, ప్రజలు కూడా ఇబ్బంది పడుచున్నారు. కావున, ఆవులను గోశాలకు తరలించడం గానీ లేదా కార్పోరేషన్ వారు గోశాల ఏర్పాటుచేసే విధంగా గానీ చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించడమైనది.

77/190- సత్యనారాయణపురం 47వ డివిజను నందు గల శానిటరీ ఆఫీసు నందు బాత్‌రూమ్ లేనందున శానిటరీ వర్కర్లు ఇబ్బంది పడుతున్నారు. కావున, బాత్‌రూమ్‌ని నిర్మించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

78/191- AKTP స్కూలు నందు విద్యార్థులు చాలా మంది ఉండటం వలన మరికొన్ని టాయిలెట్స్‌ని నిర్మించవలసినదిగా మరియు పాతగా ఉన్న టాయిలెట్స్‌ని బాగు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

79/192- 47వ డివిజనులోని NRP రోడ్డు నందు ఎన్నో వ్యాపార సంస్థలు, చిన్న చిన్న వర్తకులు, స్ట్రీట్ వెండర్లు వ్యాపారాలు నిర్వహించుచున్నారు. ఈ వ్యాపారస్తులు గానీ, వాటి కోసం వచ్చే ప్రజలు గానీ పబ్లిక్ టాయిలెట్స్ లేక బాగా ఇబ్బంది పడుతున్నారు. అందుకోసం అక్కడ బయో-టాయిలెట్స్ నిర్మించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీమతి కొండపల్లి అనసూయ, 43వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన :-</u>**

80/193- 43వ డివిజనులో బావాజీపేట, దుర్గాపురంలోని సందులన్నీ చిన్నవిగా ఉన్నందు వలన పెద్ద ఎయిర్‌టెక్ మిషన్ ఆ సందులలోకి వెళ్లటం లేదు. కావున, 43వ డివిజనులో చాలా సందులకు డ్రైనేజి ప్రాబ్లమ్ ఉన్నది. అందువలన ఒక చిన్న ఎయిర్-టెక్ మిషన్ కొత్తది సర్కిల్-II కి కేటాయించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీమతి అల్లు వెంకట జయలక్ష్మి, 49వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు :-</u>**

81/194- 49వ డివిజను పాత రాజరాజేశ్వరీపేటలో బీరువాల కంపెనీ స్ట్రైట్‌గా రైట్ సైడ్ రోడ్డులో కనీసం రోడ్డు లేదు. వాళ్లకి కనీసం మంచినీరు తాగటానికి వాటర్ లైను కూడా లేదు. అండర్ గ్రౌండ్ డ్రైనేజి వసతులు కూడా లేవు. సైడు డ్రైన్లు కూడా అసలు కట్టలేదు. కనీస అవసరాలు కూడా వాళ్లకి లేవు. జె.పి.అపార్టుమెంట్సు వెనకాల భాగంలో డస్ట్ పోసి కనీసం CC రోడ్లు వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

82/195- 49వ డివిజను పాత రాజరాజేశ్వరీ పేట, కంసాలీపేటలో తమ్మిన పోతురాజు నగరపాలక సంస్థ పాఠశాలలో మరుగుదొడ్లు 2 ఉన్నవి. 120 మంది పిల్లలకు మరియు టీచర్లకు చాలటం లేదు. చిన్నపిల్లల టాయిలెట్స్ చాలక బాలికలు "క్యూ" పద్ధతిలో చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఈ స్కూలుకు టాయిలెట్స్ 2 పెంచి, అండర్ గ్రౌండ్ డ్రైనేజి లేదు కావున డ్రైనేజి కనెక్షను కల్పించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

83/196- 49వ డివిజను పాత రాజరాజేశ్వరీ పేటలో రోడ్డు ఎక్స్‌టెన్షన్ చేయవలసియున్నది. 6 నెలల క్రితం వర్కు శాంక్షను అయింది. కానీ, యిప్పటి వరకు ఒక్క పని కూడా జరుగలేదు. అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా స్పందించటం లేదు. ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారు? పెట్రోలు బంకు దగ్గర నుంచి న్యూ రాజరాజేశ్వరీపేట వరకు రోడ్డు ఎక్స్‌టెన్షన్ చేశారు. పాత రాజరాజేశ్వరీపేట రైల్వే గేటు దగ్గం నుంచి ఎర్రకట్ట ధనేకుల వెంకటేశ్వరరావు ర్యాంపు రోడ్డు

వెడల్పు చేయవలసి ఉన్నది. రోడ్డు ఎక్స్‌టెన్షన్ పుష్కర గ్రాంటులో శాంక్షను అయి ఉన్నందున త్వరగా పనులు మొదలుపెట్టాలని ప్రతిపాదించడమైనది.

84/197- 49వ డివిజను పాత రాజరాజేశ్వరీ పేటలో నూర్ మహమ్మద్ ఉర్దూ స్కూలు ఉన్నది. ఇది విజయవాడ నగరపాలక సంస్థ పాఠశాల. ఈ స్కూలుకి ప్రహరీ గోడ లేదు. చిన్నపిల్లలకు మరియు టీచర్లకూ చాలా ఆటంకంగా ఉన్నది. ప్రహరీగోడ నిర్మించి, సైడు గ్రిల్స్ మరియు 5 తరగతులకు ఇనుప తలుపులు పెట్టించవలసినదిగా అధికారులను కోరడమైనది. కమ్యూనిటీ హాలుకి ఐరన్ గేటు లేక కుక్కలు వీర విహారం చేస్తున్నాయి. భయంకరమైన దుర్వాసన వస్తున్నది. కావున వెంటనే ప్రహరీగోడ, ఐరన్ గేటు పెట్టించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

85/198- 49వ డివిజను పాత రాజరాజేశ్వరీ పేటలో పాత బోరింగులు అన్నీ పాడైపోయినాయి. వాటి స్థానంలో క్రొత్త బోరింగులు వేయవలసినదిగా కోరుతున్నాను. మహంకాళికమ్మ గుడి రోడ్డు చివర బోరింగు వేయటానికి ప్రయత్నిస్తే రాళ్ళు పడినందున ఆపేసారు. రిగ్‌తో వేస్తానన్నారు. యిప్పటివరకు రాలేదు. 5 బోరింగు పంపులు ఉన్న చోట్ల రాళ్ళు పడినవి. ఇవి Rig లతో కొత్త బోరింగులు ఏర్పాటు చేయవలసినదిగా కమీషనరు గారిని కోరుచున్నాను. పేద ప్రజలు నివసించే ప్రాంతం కనుక మంచినీరు సరిగ్గా రావటం లేదు. ప్రజల కోరిక మేరకు క్రొత్తవి ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

86/199- 49వ డివిజను పాత రాజరాజేశ్వరీ పేటలో, కంసాలీపేటలో సైడు కాలువలు లేక జ్యుడీషియల్ కాలనీలో ప్రజలు చాలా యిబ్బందులు పడుతున్నారు. సిటీ కేబుల్ ఆఫీసు రోడ్డులో సైడు డ్రైన్సు లేక వర్షాలు వచ్చినప్పుడు నీరు నిల్వ ఉండి దోమలు రావడం జరుగుతున్నది. జ్యుడీషియల్ కాలనీ 1, 2, 3, 4, 5 రోడ్ల మధ్య కల్వర్టులు అన్నీ పగిలిపోయినవి. పిల్లలు, పెద్ద వయసు వారు రోడ్డు దాటేటప్పుడు చాలా యిబ్బందులు పడుతున్నారు. కనుక స్టామ్ వాటర్ డ్రైన్స్ ప్రాజెక్టు క్రింద 49వ డివిజనులో అన్ని సైడు డ్రైన్లు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ మద్దా శివశంకర్, 16వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు :-</u>**

87/200- 16వ డివిజను నందు రైతు బజారులో ఉన్నటువంటి 3 లేక 4 షాపులు మినహా మిగిలినవన్నీ మూసివేసి ఉంటున్నవి. దీనివలన కార్పోరేషన్ పూర్తిగా ఆదాయం కోల్పోవడం జరుగుతున్నది. పైన తెలిపిన ప్రదేశంలో గానీ, దాని దగ్గరలో గానీ ఎక్కడా కూడా కళ్యాణ మండపములు లేవు. కానీ, స్థానికముగా పేద, మధ్య తరగతి ప్రజలు షుమారు 40 వేల మంది నివసించుచున్నారు. కావున, రైతుబజారును తీసి ఆ ప్రదేశములో స్థానిక ప్రజలకు ఉపయోగకంముగా ఉండుటకు క్రింద భాగములో కమర్షియల్ కాంప్లెక్సు మొదటి అంతస్తులో కళ్యాణమండపమును నిర్మించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

88/201- 16వ డివిజను నందు కనకదుర్గ వారధి వద్ద నుండి రాధాకృష్ణ రోడ్డు వరకు ట్రంకు లైను (యు.జి.డి) వేయడం వలన అంతకుముందు ఉన్నటువంటి BT రోడ్డు అధ్వాన్నంగా తయారైనది. దీనివలన స్థానిక ప్రజలకు చాలా యిబ్బందికరంగా ఉంటున్నది. కావున, పైన తెలిపినటువంటి రోడ్డును BT రోడ్డుగా నిర్మించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

89/202- 16వ డివిజను నందు సైడు కాలువలు బాగా డౌన్‌గా వుండుట వలన చిన్న వర్షానికి కూడా కాలువ నిండి రోడ్డు పైకి నీరు వచ్చుచున్నది. దోమలు విపరీతంగా పెరుగుచన్నవి. వీటితోపాటుగా ఎలుకలు మట్టిని తోడుతున్నవి. కావున, సైడు కాలువల ఎత్తు పెంచవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి గుర్రం కనకదుర్గ, 30వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు :-**

90/203- 30వ డివిజనులో నీటి సమస్య ఎక్కువగా ఉన్నది. రోడ్డులో తవ్వి వేసిన పైపులు లీకులు అవుతున్నాయి. వాటిని పూడ్చటం లేదు. కావున, ఈ సమస్య పరిష్కరించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

91/204- సిండికేట్ బ్యాంకు కాలనీలోని కోస్ట్ స్కూలు ఎదురు సందులో స్విమ్మింగ్‌పూల్ రోడ్డులో కాలువలు లేక మురుగునీరు ఇళ్ళల్లోకి ప్రవేశించి ప్రజలు చాలా యిబ్బందులు పడుతున్నారు. కావున, యిరువైపులా సైడు డ్రైన్లను వీలయినంత త్వరగా నిర్మించవలెనని ప్రతిపాదించడమైనది.

92/205- స్విమ్మింగ్ పూల్ వెనుక వైపు ఖాళీ స్థలం ఉన్నది. అది ఎవరైనా ఆక్రమించుకుంటారని గత కమీషనరుగారు స్థలం చుట్టూ గోడను నిర్మించటం జరిగినది. యిప్పుడు అక్కడి ప్రజలు ఆ ప్రహారీగోడను కాస్తా పగులగొట్టి రోడ్డు యివ్వవలసినదిగా కోరుచున్నారు. కావున, రోడ్డు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

93/206- ప్రసాద్ థియేటర్ సందులో కొత్త రోడ్డు మరియు యిరు వైపులా సైడు డ్రైన్లను నిర్మించవలెనని ప్రతిపాదించడమైనది.

94/207- అడ్డ రోడ్డు పైన వాటర్ ట్యాంకు శుభ్రపరచుటకు ఒక సెక్యూరిటీ గార్డుని నియమించవలెను. ఎందుకనగా అక్కడి ఆకతాయిలు కొందరు వ్యర్థ పదార్థములు, ఖాళీ సీసాలు ట్యాంకు నందు పడవేస్తున్నారు. కావున, ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. కావున, ట్యాంకు దగ్గర ఒక సెక్యూరిటీ గార్డుని నియమించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

95/208- నాగమ్మ సత్రం ఎదురు సందు భీమనవారిపేట, యానాదుల సందుల నందు కాలువలు, మెట్లు పూర్తిగా పాడయినవి. కావున, వాటికి మరమ్మత్తులు చేయించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి జమలపూర్ణమ్మ, 35వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు :-**

96/209- 35వ డివిజను ప్రైజరేపేటలో (1) ఏరువ ప్రకాశం వీధి (2) కటికల వారి వీధి కొండ ప్రాంతమున దశాబ్ద కాలము పైబడి నివాసం ఉంటున్న కొండ పై భాగము నివాసితులు కిందికి, పైకి రావటానికి, పోవటానికి మెట్ల దారి లేక చాలా యిబ్బంది పడుతున్నారు. (1) ఏరువ ప్రకాశం వీధి (2) కటికల వారి వీధులలో షుమారు 20 మీటర్లు స్థానకుల సౌకర్యార్థం మెట్ల మార్గం ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

97/210- 35వ డివిజను పెనుమాక దేవదాసు వీధిలోని డోరు నెం.6-3-8 నుండి 6-3-14 వరకు యిరు వైపులా మురుగు కాలువ పాతబడి శిథిలావస్థ స్థితిలో ముక్కలు ముక్కలుగా విరిగిపోయి మురుగునీరు ప్రవహించకుండా కాలువలో పడిపోయినవి. మురుగు నీరు పారుదల అవ్వక మురుగు కాలువ స్తంభించి పోయినది. కావున, మురుగు కాలువ మెరకలేపి నూతనముగా నిర్మించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

98/211- 35వ డివిజను కె.టి.రోడ్డు వెంబడి పరశురామ్ వీధి నుండి చిట్టినగర్ వరకు, చిట్టినగర్ ప్రైజరేపేట బైపాస్ రోడ్డు (ఎర్రకట్ట) తాటికొండ వారి వీధి వద్ద నుండి పచ్చా పాపయ్య నగరపాలక సంస్థ స్కూలు వద్ద వేశపోగు వారి వీధి వరకు వీధుల పేర్లు తేలికగా గుర్తించుటకు వీధి పేర్లు వ్రాసి ఉన్న బోర్డులను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

99/212- విజయవాడ నగరం రాజధాని పరిపాలనా నగరంగా రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ప్రభుత్వ ముఖ్య అధికారులు నగరంలో ఎక్కువగా నివసిస్తున్నందున నగరాన్ని మరింత పరిశుభ్రంగా తీర్చి దిద్దాల్సి వున్నది. ప్రస్తుతం నగరంలో పనిచేయుచున్న పారిశుధ్య డ్రైనేజీ కార్మికుల సంఖ్య సరిపోకపోవడం వలన జక్కంపూడి కాలని (వై.యస్.ఆర్. కాలనీ) యం.జి.రోడ్డు, ఏలూరు, కెనాల్ రోడ్లు మొదలగు జాతీయ రహదార్లు పరిశుభ్రంగా లిట్టర్ ఫ్రీ జోన్‌గా చేయుటకు మరియు రాబోవు కృష్ణా పుష్కరముల సందర్భముగా కూడా పారిశుద్ధ్య కార్మికులను నియమించుచున్నారు. గతంలో నగరపాలక సంస్థ పారిశుద్ధ్య విభాగంలో పనిచేసి లాంగ్ ఆబ్‌సెన్‌టీస్‌గా వైదొలిగిన, డ్వాక్రా, సి.యం.ఇ.వై. వర్కర్లుగా పనిచేసి అనుభవం గడించిన కార్మికులకు మరలా నగరపాలక సంస్థ పారిశుద్ధ్య కార్మికులుగా పునర్నియామకము కలిగించుట ద్వారా వారికి జీవనోపాధి కల్పించుటకు నిర్ధిష్టమైన చర్యలు చేపట్టాలని పాత కార్మికులుగా వారి అనుభవాలు నగర సేవకి ఉపయోగపడునట్లు తగిన చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు, 25వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

100/213- 25వ డివిజన్‌లో ఉప్పరవాగు నందు ఒక్కటి 700 చ.గజములు, మరొకటి 800 చ.గజముల స్థలాలు నిరుపయోగముగా వున్నాయి. ఆ స్థలాల్లో కార్పోరేషన్ వారిచే మహిళలకు అందరికీ ఉపయోగపడేలా అక్కడ కుట్టు మిషన్ కేంద్రం మరియు అక్కడి ప్రజలకు సౌకర్యముగా వుండేలా మరియు ఆరోగ్యము కొరకు ప్రజలకు ఆరోగ్య కేంద్రము ఒకటి ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ యేదుపాటి రామయ్య, 28వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

101/214- 28వ డివిజన్‌లోని ప్రియదర్శినీ కాలనీ నందు వున్నటువంటి శానిటరీ ఆఫీసు మరియు వాటర్ ట్యాంకు ప్రాంతాలలో చుట్టూ ప్రహరీ గోడ దెబ్బతిని పూర్తిగా పడిపోయి వున్నది. కావున, డివిజన్ ప్రజల మంచి నీటికి సప్లై అయ్యే వాటర్ ట్యాంక్ రక్షణార్థం త్వరితగతిన ప్రహరీ గోడ నిర్మించాలని ప్రతిపాదించుచున్నాను.

102/215- 28వ డివిజన్‌లోని ఆర్.టి.సి. వర్క్ షాపు గేటు ఎదురుగా వున్నటువంటి సిమెంటు రోడ్డును అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కోసం త్రవ్వి వదిలివేసినారు. కావున, సిమెంటు రోడ్డు మధ్య భాగమును మరలా సిమెంట్‌తోనే రోడ్డును పూర్తి చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ చెన్నుపాటి గాంధి, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

103/216- ALCCA English Medium స్కూలు వారికి ఆస్తి పన్ను రూ.18,000/-లు వేసినారు. దానిలో రూ.8,000/-లు మినహాయింపు ఇచ్చియున్నారు. ఆ స్కూలు పేద విద్యార్ధులకు ఉచితంగా విద్యను అందిస్తున్నారు. కనుక వారి విన్నపం మరియు తూర్పు శాసన సభ్యులు శ్రీ గద్దే రామ్మోహన్ గారి విన్నపం మేరకు మిగతా రూ.10,000/-లు ఆస్తి పన్ను కూడా మినహాయింపు యివ్వవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ షేక్ ఆసిఫ్, 40వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

104/217- నగరంలో రోడ్ల విస్తరణ పేరుతో అనేక దశాబ్దాలుగా వున్న పురాతన ప్రాచీన ఆలయాలు, మసీదులు, చర్చిలు, స్మశాన వాటికలను తొలగించటం సరికాదు. ఇటీవల రాత్రికి రాత్రి కొన్ని ఆలయాలు తొలగించటం వలన నగరంలో ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయి. తప్పని పరిస్థితిలో వాటిని తొలగించాల్సివస్తే కౌన్సిల్‌లో చర్చ అనంతరం ప్రజాభిప్రాయాన్ని కూడా తీసుకొని తదుపరి పూర్తిస్థాయి ఆమోదంతో చర్యలు చేపట్టాలి.

105/218- కౌన్సిల్ ఏర్పాటై 2 సం.ములు అయినది. గాంధీజీ మహిళా కళాశాల, గణపతిరావు రోడ్ల యందు బస్ స్టాపులను ఏర్పాటు చేయాలని నేను అనేకమార్లు ప్రతిపాదనలు చేసినాను. ఎండకు, వానకు విద్యార్థులు, కార్మికులు, ఉద్యోగులు చాలా ఇబ్బందులు పడుచున్నారు. గతంలో ఈ ప్రతిపాదనలను స్పోర్ట్సు మరియు ట్రాఫిక్ కమిటీలో ప్రతిపాదించినాను. ఇప్పటి వరకు ఎందుకు చర్యలు చేపట్టలేదు.

ఇటీవల 40వ డివిజన్‌లో అనేక నూతన రహదార్ల నిర్మాణం జరిగినది. గతంలో వున్న స్పీడ్ బ్రేకర్లను రోడ్డు నిర్మాణంలో తొలగించారు. గతంలో వున్న స్పీడ్ బ్రేకర్లను తక్షణం ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను.

**<u>శ్రీమతి పి.ఝాన్సీలక్ష్మి, 18వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-</u>**

106/219- 18వ డివిజన్ నందు గల పంది ఏసుపాదం వీధి, కొడాలి ఇజ్రాయిల్ వీధి, ఇందుపల్లి జయరాజ్ వీధి, బొబ్బూరి పురుషోత్తం వీధి, పై తెల్పిన వీధుల నందు అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు 30 సం.ములు క్రితం నిర్మించినారు. మురుగు నీరు సరిగా వెళ్ళడం లేదు. కావున, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లైన్లు నూతనముగా వేసి సి.సి. రోడ్లు నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

107/220- 18వ డివిజన్ నందు నెహ్రూ నగర్‌లోని అంబేద్కర్ వీధి అండర్ గ్రౌండ్ డ్రైనేజి మరియు సి.సి. రోడ్డును నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, 48వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-</u>**

108/221- రానున్న కృష్ణా పుష్కరములను దృష్టిలో వుంచుకొని దేశంలోని 10 ప్రాంతముల నుండి వచ్చు పుష్కర యాత్రికులకు అనేక సౌకర్యములు చేయుటకుగాను రాష్ట్ర ప్రభుత్వము వారు నగరపాలక సంస్థకు సూచించిన మేరకు అభివృద్ధిపరచుటకు రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వములు అదనపు గ్రాంట్ల రూపేణా ఆర్థిక సహకారము అందించవలసియున్నది. కానీ, ప్రభుత్వములు అందించిన అర కొర (చాలి చాలని) నిధులతో ఈ కార్యక్రమములను పూర్తి చేయుట అసాధ్యమని అందరకూ తెలిసిన విషయమే.

కావున, ప్రతిష్ఠాత్మకముగా నిర్వహించవలసిన పుష్కర ఏర్పాటులకు ప్రభుత్వమే పూర్తి బాధ్యతతో కూడిన ఆర్థిక సహకారము అందించవలయును. ఎట్టి పరిస్థితులలోను నగరపాలక సంస్థ యొక్క ఆర్థిక వనరులను వినియోగించరాదని ప్రతిపాదించడమైనది.
(నోట్: దీనికి భిన్నముగా నగరపాలక సంస్థలోని అధికారులు, పాలక వర్గము ప్రవర్తించిన సంస్థ యొక్క ఒడిదుడుకులకు వారే భాద్యత వహించవలసి వుండును).

109/222- నగరంలో ముఖ్య రహదారులను పెంచుటకు లోగడ నగరపాలక సంస్థ మరియు యితర ప్రభుత్వ సంస్థలు కలసి ఆయా ప్రాంతాల్లో వున్న యజమానుల వద్ద నుండి కావలసిన స్థలములను ప్రజల ప్రయాణ సౌకర్యముల నిమిత్తము తీసుకొనియున్నవి. యిటుల సేకరించిన రోడ్ల విస్తరణ స్థలములను స్వల్పమైన ఆదాయము కొరకు అనేక పద్ధతులలో రాజకీయ ప్రమేయములతో కొందరు వ్యక్తుల స్వార్థచింతనకు లోబడి అన్యాక్రాంతము చేయుట చట్ట విరుద్ధము. అట్టి స్థలములను కాలానుగుణముగా యిచ్చిన అనుమతులను నగరములో పెరుగుచున్న రద్దీని దృష్టిలో వుంచుకొని వెంటనే రద్దుపర్చవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీమతి టిప్పరమల్లి జమలపూర్ణమ్మ, 35వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-</u>**

110/223- 35వ డివిజన్ టైలర్‌పేట కళ్యాణ మండపం వీధి, డోర్ నెం.6-13/4-44 గల ఇంటిలో
(1) బంగారు ఆంజనేయులు, (2) బంగారు కృష్ణ, (3) బంగారు గంగరాజు - వీరిముగ్గురు కుటుంబములతో నివసిస్తున్నారు.

ముఖ్యముగా ది.25-06-16 ఉదయం గం.9.30 ని.లకు వీరి ముగ్గురి కుటుంబములు నివాసముంటున్న ఇల్లు గ్యాస్ లీకై కాలిపోయినది. 3 కుటుంబముల వాళ్ళు నిరాశ్రయులైనారు

కనుక వారికి JNNURM పథకము క్రింద పై 3 కుటుంబములకు ఇళ్ళు కేటాయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ షేక్ ఆసిఫ్, 40వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

111/224- ఇటీవల కాళేశ్వర రావు మార్కెట్‌కు పడమర భాగములో రోడ్డుకు ఆనుకొని వున్నటువంటి భాగములో అక్రమముగా దుకాణాలు ఏర్పాటు చేసినారు. దీనిపై భారీగా ముడుపులు చేతులు మారాయని వార్తలు వినిపిస్తున్నాయి. దీని వలన కార్పోరేషన్ ఆదాయానికి భారీగా గండిపడుతున్నది. అత్యంత ఖరీదైన వ్యాపార కూడలి ప్రాంతము అగుట వలన బహిరంగ వేలముద్వారా అద్దెకు ఇవ్వవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ చందన సురేష్, 24వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

112/225- 24వ డివిజన్‌లోని రాజీవ్ గాంధీ పార్కు ప్రక్కన ప్రాంతములో పేద ప్రజలను వై.యస్.ఆర్. కాలనీకి తరలించారు. కానీ ఆధార్ మరియు రేషన్ కార్డుల పేరుతో చాలా మందికి ఇళ్ళు కేటాయించలేదు. కావున, అర్హులు అందరికీ ఇళ్ళు కేటాయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

113/226- నేషనల్ హైవే కొత్త బస్టాండ్ నుండి రామలింగేశ్వర్ నగర్ వరకు కృష్ణలంక కట్టపై 3 సబ్-వేలు ఇవ్వవలసినదిగా క్రిందటి కౌన్సిల్ నందు ప్రతిపాదించగా, ఆమోదించి ప్రభుత్వానికి పంపడం జరిగినది. కానీ ఒక సబ్-వే మాత్రమే ఇవ్వడం జరిగినది. సుమారుగా 80 వేల మంది కలిగిన కృష్ణలంక ప్రజలకు ఒక సబ్-వే చాలదు కాబట్టి మరో రెండు సబ్-వేల కొరకు ప్రతిపాదన పంపవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ గోగుల వెంకట రమణా రావు, డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదన:-**

114/227- కార్పోరేషన్ యిచ్చే టి.డి.ఆర్. బాండ్స్ జారీ చేయుటకు ఒక అధికారిని నియమించి రిజిష్టర్ మెయిన్‌టైన్‌చేసి బాండ్స్ స్కాన్‌చేసి ప్రతి 3 నెలలకొకసారి కమీషనరు గారు వెరిఫైచేసి రిజిష్టరులో సంతకం చేయాలని ప్రతిపాదించుచున్నాను.

****

## ది.30-06-2016 గురువారం ఉదయం గం.10.30 ని.లకు జరుగు సాధారణ సర్వ సభ్య సమావేశములో కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు

115/228- రాష్ట్ర ప్రభుత్వం 14వ ఆర్థిక సంఘ నిధులు 2016-17వ సంవత్సరమునకుగాను విజయవాడ నగరపాలక సంస్థకు Circular No.6018 / 14th FC / C& DMA / 2015-B3, తేది: 22-3-2016 ద్వారా 2016-17 సంవత్సరమునకు మొత్తము **రూ.3381.92 లక్షలు** కేటాయించుట జరిగినది. వాటి నుంచి IEC Activities (1%) **రూ.33.82 లక్షలు**, Capacity Building (1%) రూ.33.82 లక్షలు, SLB రూ.0.15 లక్షలు, DEABAS రూ.3.51 లక్షలు మరియు మిగిలిన మొత్తం వార్షిక అభివృద్ధి ప్రణాళిక (ADP) కొరకు **రూ.3310.63 లక్షలు** కేటాయించుట జరిగినది.

పైన తెలిపిన సర్క్యులరు నందలి నిబంధనలను అనుసరించి నగరములోని మూడు నియోజక వర్గముల పరిధిలోని నీటి సరఫరా మరియు మురుగు నీటి పారుదలకు సంబంధించిన ఈ క్రింది తెలిపిన పనులను ప్రాధాన్యత క్రమములో గుర్తించి ఆమోదము

కొరకు ఉంచడమైనది.

| Sl. No. | Name of the work | Est. Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Providing UGD Line in leftover areas and gaps in Circle-I area | 500.00 |
| 2 | Improvements to existing 16 MGD clear water sump. | 200.00 |
| 3 | Construction of 1500KL ELSR at Housing board colony in 28th Division | 400.00 |
| 4 | Providing Sewage network in un served areas like Doctors Colony, Sundaraiah Nagar, etc. | 120.00 |
| 5 | Construction of Sump cum Pump house with motor and pumping main from Old STP Singh Nagar to 40MLD STP Singh Nagar | 80.00 |
| 6 | Construction of 5MGD Filtration Plant in Head Water Works for Circle-II area | 700.00 |
| 7 | Construction of Intake Well in Head Water Works for 5MGD Filtration Plant | 120.00 |
| 8 | Providing electro-mechanical arrangements in 5MGD Filtration Plant | 40.63 |
| 9 | Providing Piping Arrangements in 5MGD Filtration Plant | 45.00 |
| 10 | Construction of 1500KL capacity ELSR including inter connections to serve Patamata Lanka area. | 400.00 |
| 11 | Construction of 200KL capacity GLSR including pumping main & interconnections at Nimmathota center hill area (Opposite Metro Whole sale mart) in 19th Division. | 135.00 |
| 12 | Providing R.C.C Np3 UGD Trunk main from Kanaka Durga Nagar main road to Kamineni Nagar DP Station and Branches, laterals for cross roads | 150.00 |
| 13 | Replacement of damaged existing 600 mm dia UGD DI pumping main from police colony to Ramalingeswara Nagar STP in 14th division. | 420.00 |
| | **Total** | **3310.63** |

కావున, 2016-17 సంవత్సరమునకు 14వ ఆర్థిక సంఘం ద్వారా కేటాయించబడిన నిధులతో పైన తెలిపిన పనులకు **రూ.3310.63** లక్షలకు వార్షిక అభివృద్ధి ప్రణాళిక (ADP) ఆమోదము కొరకు ఉంచిన ఆఫీసు వారి సూచన చదవటమైనది.
(Rc.CDB-141490/2015)

116/229- (1) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ది.12-8-2016 నుండి 23-8-2016 వరకు కృష్ణా పుష్కరాలు-2016 వేడుకలు జరుపుటకు నిర్ణయించినారు. ఈ పుష్కరాల నిమిత్తం నగరపాలక సంస్థ పరిధిలోని పనులు చేపట్టుటకు రూ.45000.00 లక్షలకు ప్రతిపాదనలు చేసి ప్రభుత్వం వారికి సమర్పించుట జరిగినది.

(2) అందుపై చీఫ్ సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు విజయవాడ నగరపాలక సంస్థ నందు కృష్ణా పుష్కరముల పనులు చేపట్టుటకుగాను మొదటి విడతగా సత్వరమే ప్రారంభించు పనులకు ప్రతిపాదనలు తయారు చేయమని ఆదేశించియున్నారు. ఈ పనుల నిమిత్తము ఫేజ్-1 లో భాగంగా రూ.10500.00 లక్షలకు రోడ్లు, డ్రైన్లు మరియు డివైడర్లకు ప్రతిపాదనలను తయారు చేసి టెండర్లు పిలుచుట జరిగినది. అన్ని పనులు జరుగుచున్నవి. తదుపరి ఈ పనులకు రాష్ట్ర ప్రభుత్వం G.O.Ms.No.77, MA&UD (Bud) Dept. తేది: 29-3-2016 నందు మొదటి విడతగా రూ.10500.00 లక్షలకు పరిపాలనా ఆమోదం తెలిపినారు. (అన్ని వివరములు ఇందుతో జతపరచడమైనది)

(3) తదుపరి రాష్ట్ర ప్రభుత్వం G.O.Ms.No.113 MA&UD (Bud) Dept., తేది: 5-5-2016 నందు రెండవ విడతగా రూ.4000.00 లక్షలకు పరిపాలనా ఆమోదము తెలిపినారు. ఈ సొమ్ము ద్వారా పుష్కర్ నగర్లు, టాయిలెట్లు, డ్రెస్ ఛేంజింగ్ షెడ్స్, అర్బన్ హెల్త్ సెంటర్స్, స్కూలు భవనములు, మంచి నీటి సరఫరా పనులు చేపట్టబడినవి. ఈ పనులకు కూడా టెండర్లు పిలుచుట జరిగినది. (అన్ని వివరములు ఇందుతో జతపరచడమైనది)

(4) శానిటేషన్, శానిటేషన్ వాహనాల నిర్వహణ, విద్యుత్ దీపములు, జనరేటర్ల పనులు చేపట్టుటకు రాష్ట్ర ప్రభుత్వం వారిని మూడవ విడతగా రూ.3900.00 లక్షలు మంజూరు చేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వం వారిని కోరడమైనది. ప్రభుత్వం నుండి ఆమోదం రావలసియున్నది. కానీ అత్యవసర దృష్ట్యా ఈ పనులకు కూడా టెండర్లు పిలుచుట జరిగినది. ఈ పుష్కరాల సందర్భముగా నగరపాలక సంస్థ చేపట్టబడిన పనుల వివరములు మరియు వాటి పురోగతి సమాచారం మరియు పరిపాలనా మంజూరు నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.CE-110542/2016)

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:

అందరు వార్డు మెంబర్లకు, కో-ఆప్షన్ సభ్యులకు మరియు ఎక్స్-అఫిషియో మెంబర్లకు,

నకలు:- మేయరు గారికి,
,, డిప్యూటీ మేయరు గారికి,
,, అందరు సూపరింటెండెంటులకు,
,, అందరు శాఖాధిపతులకు,
,, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ గారికి,
,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
,, కమీషనర్ గారి టేబుల్‌నకు,
,, నోటీసు బోర్డునకు.

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (కె) ననుసరించి కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు**

117/230 - 1. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారి సర్క్యులర్ నెంబర్: 8938/2009-M3, dt.6-4-2016 ఆఫ్ ది డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌ను చదవటమైనది.

2. ది డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారు తమ సర్క్యులర్ నందు గౌరవనీయులైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు తమ సూచనల యందు రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలు, కార్పోరేషన్‌ల యందు వీధి కుక్కల కుటుంబ నియంత్రణ కొరకు తగు చర్యలు చేపట్టవలసినదిగా సూచించినారు. అందులో భాగంగా వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహించవలసినదిగా తగు సూచనలు చేసినారు.

3. సదరు కుటుంబ నియంత్రణ ఆఫరేషన్లకుగాను ఒక్కొక్క కుక్కకు రూ.700/-లు ఖర్చు అగునని ప్రభుత్వమే ధరను నిర్ణయించడం జరిగినది. అందుకుగాను విజయవాడ నగరంలో షుమారుగా 10,000 వీధి కుక్కలు గలవని, వాటికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహించుటకు అంచనాలు రూ.70,00,000/-ల లక్షలతో తయారుచేసి ది.22-05-2016న ది హిందూ ఇంగ్లీష్ పేపర్ నందు ఒక ప్రకటనను కూడా ఇవ్వడం జరిగినది. సదరు ప్రకటన ఆధారంగా కేవలం రెండు ఏజెన్సీలు టెండర్‌లో పాల్గొని ది.27-05-2016న జరిగిన టెండర్ల యందు వారి యొక్క ధరలను సూచించినారు. కంపారిటివ్ స్టేట్‌మెంట్ తయారు చేయగా, సదరు ఫరముల వారు ఈ క్రింది విధముగా ధరను సూచించినారు.

| వ. నెం. | ఫరమ్ పేరు | ఒక కుక్కకు అంచనా విలువ రూ. | నమోదు చేసిన ధర ఒక కుక్కకు రూ. | మొత్తం రూ. | శాతం ఎక్కువ/తక్కువ |
|---|---|---|---|---|---|
| 1 | ఏనిమల్ కేర్ ల్యాండ్, తిరుపతి | 700/- | 750/- | 75,00,000 | 7% ఎక్కువ |
| 2 | ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ జీవ కారుణ్య మరియు రీసెర్చ్, విజయవాడ. | 700/- | 800/- | 80,00,000 | 14% ఎక్కువ |

పైన పేర్కొనిన కంపారిటివ్ స్టేట్‌మెంట్ ప్రకారము M/s. ఏనిమల్ కేర్ ల్యాండ్, తిరుపతి వారు అతి తక్కువ ధర రూ.750/-లు ఒక్క కుక్కకు ధరను నమోదు చేసినారు. ఇది అంచనా విలువకన్నా రూ.50/-లు ఎక్కువ అనగా 7% ఎక్కువ.

ప్రభుత్వం వారు తమ సర్క్యులర్‌లు మరియు వీడియో కాన్ఫరెన్సుల యందు కూడా వెంటనే సదరు కుక్కల కుటుంబ నియంత్రణ కొరకు అంచనాలు రూపొందించి, టెండర్లు పిలిచి, కౌన్సిల్ వారి అనుమతి తీసుకొని సదరు ప్రక్రియను ప్రారంభించి 90 రోజుల లోపుగా పూర్తి చేయవలసినదిగా తగు ఆదేశములు జారీ చేసియున్నారు.

కావున, M/s. ఏనిమల్ కేర్ ల్యాండ్, తిరుపతి వారి అతి తక్కువ ధర రూ.750/-లు ఒక కుక్క ఆపరేషన్ నిమిత్తము ఆమోదించవలసినదిగాను మరియు 10,000 వీధి కుక్కలకు అగు వ్యయము రూ.75,00,000/-లు మంజూరు చేయవలసినదిగాను కౌన్సిల్ వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.ఎఫ్.4-124298 / 2016)

118/231- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గాంధీనగర్‌లో గల శ్రీ రాజగోపాలాచారి మార్కెట్, కాంప్లెక్స్ అతి పురాతనమై ఉండి శిధిలావస్థకు చేరియున్నది. ప్రస్తుతము ఈ కాంప్లెక్స్ నందు 180 నెంబర్ల షాపులు కలవు. ఈ మార్కెటును కూల్చివేసి క్రొత్త మార్కెట్ కాంప్లెక్స్ సి+జి+5 అనగా ఏడు అంతస్థులు దశలవారీగా కట్టుటకు నిర్ణయించినారు. కాని విజయవాడ నగరపాలక సంస్థ యొక్క ఆర్థిక పరిస్థితి దృష్ట్యా సి+జి+1 అనగా మూడు అంతస్థులు సెల్లారు పార్కింగ్, గ్రౌండు మరియు మొదటి అంతస్థు నిర్మాణము మొదట దశగా చేపట్టుటకు నిర్ణయించినారు.

ఈ నిర్మాణమునకు సంబంధిత ప్లాను, డిజైన్లు మరియు అంచనాలు తయారు చేయుటకు గాను మెస్సర్స్ NCPE Engineering Ltd., హైదారాబాదు కన్సల్టెన్సీ వారికి అప్పగించడమైనది. సెల్లారు, గ్రౌండ్ మరియు మొదటి అంతస్థు నిర్మాణము చేపట్టుటకు సుమారుగా రూ.991.00 లక్షలకు అంచనాలు మరియు సంబంధిత ప్లాన్ మరియు డిజైన్లు విజయవాడ నగరపాలక సంస్థ వారికి సమర్పించడమైనది.

1. కార్పోరేషన్ సాధారణ నిధులతో నిర్మాణము పూర్తిచేసి షాపులకు గుడ్‌విల్ మరియు అద్దె ప్రాతిపదికపై ఓపెన్ ఆక్షన్ ద్వారా కేటాయించుట.
2. ఆర్థిక సంస్థల నుండి ఋణమును తీసుకొని నిర్మాణము పూర్తిచేసి గుడ్‌విల్ మరియు అద్దె ప్రాతిపదికపై ఓపెన్ ఆక్షన్ ద్వారా కేటాయించుట.
3. గుడ్‌విల్ మరియు అద్దె ప్రాతిపదికపై షాపులు ముందుగా ఓపెన్ ఆక్షన్ ద్వారా కేటాయించి వచ్చిన నిధులతో నిర్మాణము చేపట్టుట.
4. పి.పి.పి. పద్ధతిపై భాగస్వామిని నిర్ణయించి కార్పోరేషన్ వాటాగా వచ్చిన షాపులను గుడ్‌విల్ ప్రాతిపదికపై ఓపెన్ ఆక్షన్ ద్వారా కేటాయించుట.
5. మరియు ఏదైన ఉత్తమ పద్ధతి అని భావించిన యెడల ఆ పద్ధతిపై కేటాయించుట.

కావున మెస్సర్స్ NCPE Engineering Ltd., హైదారాబాదు కన్సల్టెన్సీ వారు తయారు చేసిన ప్లాను, డిజైన్లు మరియు అంచనా రూ.991.00 లక్షలు, మంజూరు కోరుచూ మరియు అందులకు అవసరమగు నిధులను పై పేర్కొనబడిన ఏదైన ఒక్క పద్ధతిపై నిర్మాణమును చేపట్టుటకు కౌన్సిల్ వారి నిర్ణయము కొరకు ఆఫీసు వారు వ్రాసిన సూచన కౌన్సిల్ వారి ముందు ఆమోదము కొరకు ఉంచుచూ సదరు ప్లాను గవర్నమెంటు వారి ఉత్తర్వులు కొరకు పంపించుటకు కూడా కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది.
(Rc.E11-124586/2016)

119/232- విజయవాడ నగరపాలక సంస్థ 24వ డివిజన్ నందు వున్న స్వర్గపురిలో ఏర్పాటు చేసిన ఎలక్ట్రికల్ క్రిమిటోరియం యొక్క పొగ గొట్టము (చిమ్నీ) నుండి వచ్చు పొగ మరియు ధూళి వలన స్థానిక ప్రజలు అనారోగ్యమునకు మరియు ఊపిరితిత్తుల వ్యాధులకు గురియగుచున్నారు. కావున, ఎలక్ట్రికల్ క్రిమిటోరియంను త్వరితగతిన రిపేరు చేయించగలరని కోరుతూ స్థానిక కార్పోరేటర్ గారు కౌన్సిల్ వారికి ప్రతిపాదన పంపగా, అందుపై కౌన్సిల్ వారు C.R.No.33/33, dt.6-4-16 ప్రకారము ఆఫీసు రిమార్కులు కోరియున్నారు.

పైన ఉదహరించిన ఎలక్ట్రికల్ క్రిమిటోరియంను 1991వ సంవత్సరములో ప్రారంభించుట జరిగినది. అప్పటి నుండి ప్రతి రోజు షుమారుగా 10 నుండి 15 మృత దేహములను దహనము చేయుట జరుగుచున్నది. క్రిమిటోరియంను ప్రారంభించిన 25 సంవత్సరముల కాలములో సుమారు 25,000 పైబడి మృత దేహములను దహనము చేయుట జరిగినది. కొన్ని మరమ్మత్తులు కూడా చేయించుట జరిగినది.

క్రిమిటోరియంలు అమర్చుట యందు అనుభవము గల కంపెనీదారులు, నగరపాలక సంస్థ అధికారులు మరియు స్థానిక కార్పోరేటరు ఆధ్వర్యంలో ఎలక్ట్రికల్ క్రిమిటోరియంను పరిశీలించుట జరిగినది.

**<u>పరిశీలన నందలి ముఖ్యాంశములు</u>**:

1. ప్రస్తుత క్రిమిటోరియం ప్లాంటు సుమారుగా 25 సంవత్సరముల క్రితం ఏర్పాటు చేయబడినది. క్రిమిటోరియం ప్లాంటు పనిచేయు సామర్థ్యం యొక్క కాల పరిమితి రమారమి 15 సంవత్సరముల నుండి 20 సంవత్సరముల వరకు పనిచేయుటకు మాత్రమే అవకాశం కలదు.
2. ఎలక్ట్రికల్ క్రిమిటోరియము ద్వారా ప్రతి రోజు సుమారు 3 నుండి 4 మృత దేహములు మాత్రమే దహనము చేయవలసివున్నది. కానీ రమారమి 10 పైచిలుకు మృత దేహములు దహనము చేయుట జరుగుచున్నది. ఈ విధముగా చేయుట వలన ఎలక్ట్రికల్ దహన వాటిక త్వరగా పాడైపోవు అవకాశం ఉన్నది. ప్రస్తుత ఎలక్ట్రికల్ దహన వాటిక స్థానములో కొత్తగా మరియొకటి ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత ఉన్నది.
3. మృత దేహములను దహన వాటికలోనికి పంపుటకు ఉపయోగించు ఇనుప ట్రాలీ కూడా పనిచేయుట లేదు.
4. ప్రస్తుతము ఉన్నటువంటి ఎలక్ట్రికల్ ప్యానల్ బోర్డులు పాడైన స్థితిలో వున్నవి. వాటిని కూడ కొత్తవి ఏర్పాటు చేయవలసి ఉన్నది.
5. ఆంధ్రప్రదేశ్ పర్యావరణ కాలుష్య నియంత్రణ మండలి వారి ఆదేశముల ప్రకారము క్రిమిటోరియం ప్లాంటు యొక్క చిమ్నీ ఎత్తు సుమారుగా 100 అడుగులు మాత్రమే ఉన్నది. అందువలన దుమ్ము ధూళి కణములు చుట్టు ప్రక్కల ఇళ్ళమీద పడుచున్నది. చిమ్నీ ఎక్కువ శాతం పెచ్చులు ఊడిపోవుటకు సిద్ధముగా వున్నది.
6. పర్యావరణ కాలుష్య నియంత్రణ సామగ్రిని ఏర్పాటు చేయవలసి వున్నది. ఇలా చేయుట వలన దుర్వాసన మరియు వాతావరణ కలుషితం లేకుండా వుండును.
7. విద్యుత్ సరఫరా నిలిపివేసిన సమయములో దహన వాటిక నుండి దుమ్ము ధూళి చిమ్నీ ద్వారా బయటకు పోవుటకు ఉపయోగించు పరికరము పనిచేయుటకు 125 KVA సామర్థ్యము గల జనరేటర్ ఏర్పాటు చేయవలసి ఉన్నది.

పై పరిశీలన అనుసరించి ఈ క్రిమిటోరియం నిర్వహణ మొదలుపెట్టి 25 సంవత్సరములుదాటినందున క్రిమిటోరియం పరిస్థితినిబట్టి రిపేరు చేయుట సాధ్యపడదని, సాంకేతిక పరిజ్ఞానములో వచ్చిన మార్పులను దృష్టిలో పెట్టుకొని పర్యావరణ కాలుష్య నియంత్రణ మండలి వారి నియమ నిబంధనలకు

కొత్తగా ఎలక్ట్రికల్ క్రిమిటోరియం ప్లాంట్‌ను 125 KVA సామర్థ్యము గల జనరేటర్‌తో ఏర్పాటు చేయుటకు రమారమి అంచనా విలువ రూ.51.70 లక్షలు అగును మరియు దీనికి ఏర్పాటు చేయవలసిన సివిల్ నిర్మాణపు పనులకు అదనముగా రమారమి రూ.10.00 లక్షల వరకు అగుటకు అవకాశము వున్నది.

( లేక )

క్రొత్తగా యల్.పి.జి. గ్యాస్ క్రిమిటోరియంను ఏర్పాటు చేయుటకు రమారమి అంచనా విలువ రూ.46.50 లక్షలు అగును మరియు దీనికి ఏర్పాటు చేయవలసిన సివిల్ నిర్మాణపు పనులకు అదనముగా రమారమి రూ.10.00 లక్షల వరకు అగుటకు అవకాశము కలదు.

<u>ఎలక్ట్రికల్ క్రిమిటోరియమునకు మరియు</u>
<u>యల్.పి.జి. గ్యాస్ క్రిమిటోరియమునకు గల వ్యత్యాసములు</u>

| | ఎలక్ట్రికల్ క్రిమిటోరియం | యల్.పి.జి.గ్యాస్ క్రిమిటోరియం |
|---|---|---|
| ఇంధనం ఖర్చు | నెలకు కరెంటు బిల్లు రమారమి ఖర్చు రూ.60,000/-లు వచ్చును. (300 మృత దేహములకు మరియు అన్ని పరికరములకు కలిపి).<br><br>నెలకు రమారమి కరెంటు ఖర్చు = రూ.60,000 / 300 మృత దేహములు.<br><br>మృత దేహము ఒక్కింటికి రూ.200/-లు అగును. | ఒక్కొక్క మృత దేహమునకు : 19 kgs. సిలెండర్ అవసరము, 300 మృత దేహములకుగాను 300 గ్యాస్ సిలెండర్స్ నెలకు అవసరము అగును.<br><br>నెలకు రమారమి గ్యాస్ ఖర్చు = రూ.650 x 300 = రూ.1.95 లక్షలు అగును.<br><br>మృత దేహము ఒక్కింటికి అగు ఖర్చు రూ.1.95 లక్ష / 300 = రూ.650/-. |

పైన ఉదహరించిన ఆఫీసు రిమార్కులు కౌన్సిల్ వారికి విశదీకరించుటకు మరియు తగు నిర్ణయము గైకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.
(ఆర్.సి.ఇ3-131028/2016).

120/233- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గాంధీనగర్ రిజర్వాయర్స్ కాంపౌండ్ నందు తూర్పు మరియు ఉత్తరము వైపున (జి+2) షాపింగ్ కాంప్లెక్స్ కట్టుటకు నిర్ణయించినారు. కాని విజయవాడ నగరపాలక సంస్థ యొక్క ఆర్థిక పరిస్థితి దృష్ట్యా జి+1 గ్రౌండు మరియు మొదటి అంతస్థు నిర్మాణము మొదట దశగా చేపట్టుటకు నిర్ణయించి, రూ.150.00 లక్షలకు అంచనాలు తయారు చేయడమైనది.

1. కార్పోరేషన్ సాధారణ నిధులతో నిర్మాణము పూర్తిచేసి షాపులకు గుడ్‌విల్ మరియు అద్దె ప్రాతిపదికపై ఓపెన్ ఆక్షన్ ద్వారా కేటాయించుట.
2. హడ్కో ఋణమును తీసుకొని నిర్మాణము పూర్తిచేసి గుడ్‌విల్ మరియు అద్దె ప్రాతిపదికపై ఓపెన్ ఆక్షన్ ద్వారా కేటాయించుట.

కావున షాపింగ్ కాంప్లెక్సు నిర్మాణమునకుగాను రూ.150.00 లక్షలు హడ్కో ఋణం/ మున్సిపల్ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుచూ గౌరవ మేయరు గారు ఇచ్చిన ముందస్తు అనుమతిని ర్యాటిఫై చేయుటకుగాను కౌన్సిలు వారి ముందుంచడమైనది.
(Rc.E11-127487/2016)

121/234- విజయవాడ నగరపాలక సంస్థ నందు ప్రతి రోజు షుమారు 550 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పన్నమగుచున్నది. తదుపరి ఈ చెత్తను నగరములో వివిధ వార్డుల యందు ఉంచిన డంపర్ బిన్నులు నిండిన పిదప డంపర్ ప్లేసర్ వాహనముల ద్వారా ట్రాన్సఫర్ స్టేషన్స్‌కు తరలించుట జరుగుచున్నది. ప్రస్తుతము 15 నెం. డంపర్ ప్లేసర్ వాహనములు వినియోగించి సరాసరిగా రోజుకు 370 నెం.ల డంపర్ బిన్‌లను తరిలించుట జరుగుచున్నది. ఈ క్రమములో డంపర్ వాహనముల యొక్క నిర్వహణ, వీటి కొరకు ఉపయోగించు ఇంధనముల వినియోగము ఇబ్బందికరముగా ఉన్నందున, డంపర్ బిన్నుల తరలింపు ప్రక్రియను అవుట్ సోర్సింగ్ చేయుటకు ప్రతిపాదించడమైనది.

సదరు ప్రక్రియను అవుట్ సోర్సింగ్ చేయుట ద్వారా విజయవాడ నగరపాలక సంస్థకు ఈ క్రింది తెలిపిన లాభములు కలుగునని తెలియపరచటమైనది.

(1) డంపర్ ప్లేసర్ వాహనముల యొక్క రిపేర్ల నిర్వహణ సత్వరమే పూర్తి అగును.
(2) ఇంధనము యొక్క వృధా వినియోగము తగ్గుతుంది.
(3) డ్రైవర్లు మరియు క్లీనర్ల యొక్క నిర్వహణ మరియు కేటాయింపు భారము తగ్గుతుంది.

ఈ ప్రతిపాదిత వ్యవస్థ నందు టెండరుదారుడు విజయవాడ నగరపాలక సంస్థ యొక్క ప్రస్తుతము వినియోగించుచున్న డంపర్ ప్లేసర్ వాహనములు వినియోగించుకొనుచూ వాటి యొక్క రిపేర్లు వాహనమునకు కావలసిన ఇంధన ఏర్పాట్లు మరియు డ్రైవర్లు, క్లీనర్లు ఏర్పాటు చేసుకొని వివిధ వార్డుల యందు నిండిన డంపర్ బిన్‌లను ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌లకు తరలించవలసియున్నది.

సదరు ప్రతిపాదనను 6 నెలలకు చేయుటకుగాను అంచనాలు తయారు చేయగా రూ.1,99,66,000/- అగుచున్నది. కావున, విజయవాడ నగరపాలక సంస్థ యొక్క డంపర్ ప్లేసర్ వాహనములను వినియోగించుకొని వివిధ వార్డులలో ఉన్న డంపర్ బిన్నులను అజిత్‌సింగ్‌నగర్ మరియు ఆటోనగర్ నందు గల ట్రాన్సఫర్ స్టేషన్లకు తరలింపునకు 6 నెలలకుగాను అయిన అంచనాలు మొత్తం రూ.1,99,66,000/-లు విజయవాడ నగరపాలక సంస్థ శానిటేషన్ కొరకు కేటాయించబడిన నిధుల నుండి ఖర్చు చేయుటకు పరిపాలనాపరమైన ఆమోదము కొరకు మరియు టెండర్లు పిలుచుట కొరకు ఆమోదము కొరకు ఉంచడమైనది.
(Rc.V1-119269/2016)

122/235- గౌరవ ముఖ్యమంత్రివర్యులు విజయవాడ నగర పర్యటనలో భాగంగా కార్పోరేషన్ వెనుక భాగమున ఉన్న రాజీవ్‌గాంధీ హోల్‌సేల్ పూల మరియు కూరగాయల మార్కెట్టును తరలించవలసినదిగా ఆదేశములు ఇచ్చియున్నారు.

ప్రస్తుతము సదరు మార్కెట్టు నందు షాపులు ఈ క్రింది విధముగా ఉన్నవి:

| | షాపుల సంఖ్య | ఒక్కొక్క షాపు విస్తీర్ణం | మొత్తం షాపుల విస్తీర్ణం |
|---|---|---|---|
| పూల మార్కెట్టు | 81 షాపులు | 97 చ.అ. | 8,207 చ.అ. |
| కూరగాయల మార్కెట్టు | 64 షాపులు | 150 నుండి 350 చ.అ. | 11,840 చ.అ. |
| మొత్తం = | 145 షాపులు | -- | 20,047 చ.అ. |

అందుపై శ్రీయుత కమీషనరు గారి ఆదేశముల మేరకు ప్రస్తుతము రాజీవ్‌గాంధీ పార్కు ప్రక్కన ఉన్న రాజీవ్‌గాంధీ పూల మరియు కూరగాయల మార్కెట్టు సముదాయమును సింగ్‌నగర్ ఎక్సెల్ ప్లాంటు స్థలము నందు డిస్నీ ల్యాండు మరియు ఎక్సెల్ ప్లాంటు రోడ్డు కార్నర్ భాగమునకు తరలించుటకు స్థలం అనగా 2 ఎకరములు కేటాయించుటకు కౌన్సిల్ వారి ఆమోదం కొరకు ఉంచడమైనది.

అదే విధముగా సదరు నిర్మాణము

1) 145 షాపులు పార్టిషన్ గోడలు, షట్టర్స్‌తో నిర్మించుటకు షుమారు రూ.195.00 లక్షలు అంచనాలు సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు ఆమోదం కొరకు

(లేదా)

2) 145 షాపులు విస్తీర్ణం కేవలం షెడ్లుగా నిర్మాణమునకు రూ.100.00 లక్షలు అంచనాలు సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు ఆమోదం కొరకు.

పైన తెలిపిన 1 లేదా 2 లలో ఏదేని ఒక నిర్మాణ విధానము చేపట్టుటకై ఆమోదం కొరకు కౌన్సిల్‌వారి ముందుంచడమైనది.

(Rc.E11-131983/2016)

సెక్రటరీ i/c.,
విజయవాడ నగరపాలక సంస్థ.

**Council Suppl. Agenda (U/s.88K)– June, 2016**

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (కె) ననుసరించి కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశము**

123/236- విజయవాడ నగరపాలక సంస్థ నందు పనిచేయుచున్న మేనేజరు, రెవిన్యూ ఆఫీసర్ మరియు అడిషనల్ అక్కౌంటెంట్ పనిచేయుచున్న వారు అసిస్టెంటు కమీనర్లుగా ప్రమోషను పొందినందున మేనేజరు 1 పోస్టు, రెవిన్యూ ఆఫీసర్ 1 పోస్టు మరియు అక్కౌంటెంట్ 1 పోస్టు ఖాళీలు ఏర్పడినవి. సదరు పోస్టులకు సూపరింటెండెంట్ కేడర్ నుండి సీనియారిటీపై పదోన్నతి యివ్వవలసియున్నది. సదరు ఖాళీలను భర్తీచేయుటకుగాను ఈ క్రింది ప్యానలును కౌన్సిలు వారి పరిశీలనార్థము సమర్పించడమైనది.

| వరుస నెం. | పేరు | ఉద్యోగములో చేరిన తేది | సూపరింటెండెంట్ క్యాడర్‌లో చేరిన తేది | పుట్టిన తేది | సామాజిక స్థితి | విద్యార్హతలు | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|---|
| 1 | శ్రీమతి A. నాగకుమారి | 03-08-1979 | 14-7-1997 | 1-5-1961 | OC (Kapu) | BA | అభియోగములు పెండింగులో కలవు |
| 2 | శ్రీమతి I. విజయలక్ష్మి | 20-12-1982 | 21-8-2009 | 25-12-1961 | BC (D) | B.A. | |
| 3 | శ్రీ B. సాంబశివరావు | 21-12-1982 | 15-5-2010 | 22-5-1957 | OC (Kapu) | Interme-diate | |
| 4 | శ్రీ యన్.వి.యస్. ప్రసాద్ | 05-12-1983 | 25-04-2011 | 04-01-1962 | OC Brahmin | SSC | |
| 5 | శ్రీ యం. రాజ్ కుమార్ | 05-12-1983 | 06-12-2012 | 02-03-1962 | BC-D Kalavan tudu | Inter | అభియోగములు పెండింగులో కలవు |

పై ఖాళీలను భర్తీ చేసుకొనుటకుగాను అనుమతిస్తూ కమీషనరు మరియు సంచాలకులు, పురపాలక శాఖ, హైదరాబాదు వారి లెటర్ నెం.2803/2011/K3, dt.30-12-2013 ను పరిశీలనార్థము ఉంచుచూ, ప్యానల్‌కు కావలసిన 3 పోస్టులకుగాను పై 5 మంది జాబితాను యివ్వడమైనదనియూ, కనుక మేనేజర్ / రెవిన్యూ ఆఫీసర్ / ఆక్కౌంటెంటు పోస్టుల ఖాళీలను భర్తీ చేయు నిమిత్తము ఆమోదము కోరుచున్న ఆఫీసు వారి సూచన చదవడమైనది (ఎనగ్జరు జత చేయడమైనది).
(Rc.C1-2349/1993 E.No.12698).

సెక్రటరీ i/c.,
విజయవాడ నగరపాలక సంస్థ.

## ది.30-06-2016 గురువారం ఉదయము గం.10.30ని.లకు జరిగిన విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములు

### <u>సభ్యుల హాజరు</u>

1. శ్రీ కోనేరు శ్రీధర్,
   మేయరు మరియు సభాధ్యక్షులు.
2. శ్రీ గోగుల వెంకట రమణా రావు,
   డిప్యూటీ మేయరు.
3. శ్రీమతి పిన్నమనేని శివరంజని.
4. శ్రీమతి అపర్ణ దేవినేని
5. శ్రీ బొప్పన భవకుమార్
6. శ్రీమతి దాసరి మల్లేశ్వరి
7. శ్రీమతి కంచర్ల నాగ వెంకట శేషారాణి
8. శ్రీమతి షేక్ సహేరా బాను
9. శ్రీమతి దోమకొండ జ్యోతి
10. శ్రీ మహమ్మద్ నజీర్ హుస్సేన్
11. శ్రీమతి కొత్త రమాదేవి
12. శ్రీ చెన్నుపాటి గాంధి
13. శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్
14. శ్రీ కావటి దామోదర రావు
15. శ్రీ మద్దా శివ శంకర్
16. శ్రీమతి చోడిశెట్టి సుజాత
17. శ్రీమతి పాల ఝాన్సీలక్ష్మి
18. శ్రీమతి వీరమాచినేని లలిత
19. శ్రీమతి కోసూరు శైలజ
20. శ్రీ నెల్లిబండ్ల బాలస్వామి
21. శ్రీ పల్లెం రవికుమార్
22. శ్రీ గౌరిపర్తి వెంకట నరసింహారావు
23. శ్రీ చందన సురేష్
24. శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు
25. శ్రీ గుండారపు హరిబాబు
26. శ్రీ షేక్ హబీబుల్లా
27. శ్రీ యేదుపాటి రామయ్య
28. శ్రీమతి బట్టిపాటి సంధ్యా రాణి
29. శ్రీమతి గుర్రం కనకదుర్గ
30. శ్రీమతి నాగోతి నాగమణి
31. శ్రీమతి కొరికాని అనురాధ
32. శ్రీ వెణుతురిమిల్లి హరనాధ స్వామి
33. శ్రీమతి సుకాశి సరిత
34. శ్రీమతి టిప్పరమల్లే జమలపూర్ణమ్మ
35. శ్రీమతి షేక్ బీ జాన్‌బి
36. శ్రీమతి గాదె ఆదిలక్ష్మి
37. శ్రీ కొణపర్తి వెంకటేశ్వర రావు
38. శ్రీ ఉత్తమ్‌చంద్ భండారీ
39. శ్రీమతి పైడిమాల సుభాషిణి
40. శ్రీ ముప్పా వెంకటేశ్వర రావు
41. శ్రీమతి కొండపల్లి అనసూయ
42. శ్రీ కాకు మల్లిఖార్జున యాదవ్
43. శ్రీ ఆత్కూరి రవికుమార్
44. శ్రీ పిన్నంరాజు త్రిమూర్తి రాజు
45. శ్రీ గండూరి మహేష్
46. శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల
47. శ్రీమతి అల్లు వెంకట జయలక్ష్మి
48. శ్రీ బుల్లా విజయకుమార్
49. శ్రీమతి కోటిబోయిన దుర్గా భవాని
50. శ్రీమతి ఎరుబోతు శ్రావణి
51. శ్రీమతి మహ్మద్ కరీమున్నీసా
52. శ్రీమతి పిరియా జగదాంబ
53. శ్రీమతి బుగత ఉమామహేశ్వరి
54. శ్రీ నందెపు జగదీష్
55. శ్రీమతి పైడి తులసి
56. శ్రీమతి అవుతు శ్రీ శైలజ

<u>కో- ఆప్టెడ్ సభ్యులు</u> :

1. శ్రీ మహమ్మద్ ఫాతుల్లా
2. శ్రీమతి కొక్కిలిగడ్డ దేవమణి
3. శ్రీ సిద్దెం నాగేంద్ర రెడ్డి
4. శ్రీ కోలపల్లి గణేష్
5. శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి

<u>ఎక్స్-అఫిషియో సభ్యులు</u> :

1. శ్రీ బుద్దా వెంకటేశ్వర రావు, ఎమ్.ఎల్.సి.,

సభకు గౌరవ మేయరు శ్రీ కోనేరు శ్రీధర్ గారు అధ్యక్షత వహించినారు.

| | |
|---|---|
| 1/114 | ధృవీకరించడమైనది. |
| 2/115 | ప్రశ్నలు - జవాబులు. |
| 3/116 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 4/117 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 5/118 | రికార్డు చేయడమైనది. |
| 6/119 | ప్రభుత్వ ఉత్తర్వులు రికార్డు చేయడమైనది. |
| 7/120 | ఆఫీసు సూచనను ఆమోదించడమైనది. |
| 8/121 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 9/122 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 10/123 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 11/124 | తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది. |
| 12/125 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 13/126 | ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది. |
| 14/127 | పోలీసు వారి సహకారంతో తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరటమైనది. |
| 15/128 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 16/129 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 17/130 | ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది. |
| 18/131 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 19/132 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 20/133 | ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది. |
| 21/134 | ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది. |
| 22/135 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 23/136 & 38/151 | తగు చర్యలు తీసుకొనవలసినదిగా కమీషనరు గారిని కోరటమైనది. |
| 24/137 | ఈ అంశము రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉన్నది అని తెలియచేయడమైనది. |
| 25/138 | తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 26/139 | తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 27/140 | తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 28/141 | తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 29/142 | టెండరు దశలో ఉన్నందున తీర్మానము అవసరము లేదు. |
| 30/143 | తగు ప్రదేశములో ఏర్పాటు చేయవలసినదిగా తీర్మానించడమైనది. |
| 31/144 | పాత విధానములోనే రిజిష్ట్రేషన్ ప్రక్రియ కొనసాగించుటకు తీర్మానించడమైనది. |
| 32/145 | తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 33/146 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 34/147 | ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది. |
| 35/148 | ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది. |
| 36/149 | ఈ అంశము రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉన్నది అని తెలియచేయడమైనది. |
| 37/150 & 76/189 | రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది. |
| 39/152 | ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది. |

| | |
|---|---|
| 40/153 | ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది. |
| 41/154 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 42/155, 81/194, 86/199, 91/204 & 93/206 | ప్రతిపాదనను స్ట్రామ్ వాటర్ నిధులు రూ.462 కోట్ల నుండి పనులు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది. |
| 43/156 | ట్రాఫిక్ అండ్ స్పోర్ట్సు కమిటీ వారికి సిఫార్సు చేయడమైనది. |
| 44/157 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 45/158 | ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది. |
| 46/159 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 47/160 | తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 48/161 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 49/162 | ఎ.పి.యస్.పి.డి.సి.యల్. వారికి సూచిస్తూ ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 50/163 | ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది. |
| 51/164 | తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 52/165 | మైనారిటి శాఖ నిధులతో సదరు పనులను చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది. |
| 53/166 | ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది. |
| 54/167 | ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది. |
| 55/168 | ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది. |
| 56/169 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 57/170 | తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 58/171 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 59/172 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 60/173& 113/226 | నేషనల్ హైవే వారిని కోరుతూ తీర్మానించడమైనది. |
| 61/174 | ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది. |
| 62/175 | ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది. |
| 63/176 | ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది. |
| 64/177 | తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 65/178 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 66/179 | తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 67/180 | ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది. |
| 68/181 | ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది. |
| 69/182 | ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది. |
| 70/183 | ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది. |
| 71/184 | ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది. |
| 72/185 | ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది. |
| 73/186 | ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది. |
| 74/187 | రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాన్ని ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 75/188 | రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాన్ని ఆమోదించడమైనది. |
| 77/190 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 78/191 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 79/192 | ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది. |
| 80/193 | ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది. |
| 82/195 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 83/196 | ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది. |
| 84/197 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 85/198 | ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది. |
| 87/200 | ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది. |
| 88/201 | ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది. |
| 89/202 | ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది. |
| 90/203 | తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 92/205 | ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది. |
| 94/207 | తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 95/208, 106/219 & 107/220 | యస్.సి., యస్.టి., నిధుల నుండి పనులు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది. |
| 96/209 | ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది. |
| 97/210 | ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది. |
| 98/211 | ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది. |
| 99/212 | ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది.<br>పై తీర్మానముపై శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు మరియు సి.పి.ఐ. (ఎమ్) ఫ్లోరు లీడరు గారు తమ నిరసనను తెలియచేస్తూ సభ నుండి వాకౌట్ చేసినారు. |
| 100/213 | ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది. |
| 101/214 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 102/215 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 103/216 | రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాన్ని ఆమోదించడమైనది. |
| 104/217 | ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది. |
| 105/218 | ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది. |
| 108/221 | సదరు ప్రతిపాదన తిరస్కరించడమైనది. |
| 109/222 | ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది. |
| 110/223 | ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది. |
| 111/224 | ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది. |
| 112/225 | ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది. |
| 114/227 | తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది. |
| 115/228 | ఆఫీసు వారి సూచనను ఆమోదించడమైనది. |
| 116/229 | ఆఫీసు వారి సూచనను ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 117/230 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 118/231 | ప్రతిపాదన ఆమోదిస్తూ, అన్ని అంశములను పరిగణనలోకి తీసుకొని ఏది బాగుంటుందో పరిశీలించి నిర్మాణము చేయుటకు కమీషనరు గారికి అధికారమిస్తూ తీర్మానించడమైనది. |
| 119/232 | ఎలక్ట్రికల్ క్రిమిటోరియం ఏర్పాటు చేయుటకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 120/233 | ఆఫీసు సూచనను ర్యాటి ఫై చేస్తూ ఆమోదించడమైనది. |
| 121/234 | 6 నెలలకు టెండర్లు పిలుచుటకు ఆమోదించడమైనది.<br>పై తీర్మానముపై శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు మరియు సి.పి.ఐ. (ఎమ్) ఫ్లోరు లీడరు గారు తమ నిరసనను తెలియచేస్తూ సభ నుండి వాకౌట్ చేసినారు. |
| 122/235 | ప్రతిపాదన ఆమోదిస్తూ ఏదైనా ఒక నిర్మాణ విధానము చేపట్టుటకు కమీషనరు గారికి అధికారమిస్తూ తీర్మానించడమైనది.<br>పై తీర్మానముపై శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు మరియు సి.పి.ఐ. (ఎమ్) ఫ్లోరు లీడరు గారు తమ నిరసనను తెలియచేస్తూ సభ నుండి వాకౌట్ చేసినారు. |
| 123/236 | ఆఫీసు సూచనను ఆమోదించడమైనది. |

**గౌరవ మేయర్ గారి ప్రకటనతో రాత్రి గం.6.30 ని.లకు సమావేశము ముగిసినది.**

సం./-కోనేరు శ్రీధర్,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

// నకలు //

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.